తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, ఆగస్టు 29, 2025 | సంపుటి-1 సంచిక-259 పేజీలు- 17
The Largest Readers Local Digital Daily

- సహాయక చర్యల్లో జిల్లా యంత్రాంగం పనితీరు అభినందనీయం
- నష్ట పరిహారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎస్ కు ఆదేశం
- జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని సమీక్షించాలి
- చిన్న సమస్య వచ్చినా అధికారులు వెంటనే స్పందించాలి
- సీఎం రేవేంత్ రెడ్డి

## ప్రకృతి వివత్తు



జాతీయ రహదారి జలమయం





ఏడుపాయల ఆలయం జలదిగ్బంధం



# మెతుకుసీమపై వరుణుడి పంజా!

## రెండు రోజులుగా అతలాకుతలమైన జనజీవనం

- ఉప్పొంగుతున్న వాగులు..తెగిపడిన కరకట్టలు
- జలదిగ్బంధంలో దూప్‌సింగ్ తండా
- నక్కవాగులో కొట్టుకుపోయిన కారు.. కాపాడిన ఎస్‌డీఆర్ఎఫ్ టీం
- రామాయంపేటలో విద్యార్థినీలను కాపాడిన రెస్క్యూ టీం
- గండ్లు పడిన చెరువులు..నీట మునిగిన పంటలు
- ఉధృతంగా ప్రవహిస్తున్న పసుపులేరు, పుష్పలవాగు
- మెదక్‌లో కాలనీలు జలమయం
- జలదిగ్బంధంలోనే ఏడుపాయల ఆలయం
- చాలా గ్రామాలకు స్తంభించిన రాకపోకలు
- కోతకు గురైన రహదారులు
- సమీక్షించిన మంత్రులు వివేక్, రాజనర్సింహ్మ
- పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసిన కలెక్టర్

లోపలి పేజీల్లో..

### 30 సెం.మీటర్ల భారీ వర్షం నమోదు
### వరదలకు ఇద్దరు మృతి..ఒకరి శవం లభ్యం
### మెదక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక సమీక్ష

మెతుకుసీమపై వరుణ దేవుడు ఒక్కసారిగా పంజా విసిరాడు.. గత రెండు రోజులుగా ఏకధాటిగా కురిసిన వర్షానికి జనజీవనం అతలాకుతలం అయింది...జిల్లాలో ఎన్నడూ లేనివిధంగా 30 సెం.మీటర్ల వర్షపాతం నమోదు కావడంతో వాగులు, కాలువలు, చెరువుల్లో వరద ఉప్పొంగింది..ఒక్కసారిగా ప్రళయం వచ్చిందా అన్నట్లుగా గ్రామాలను వరద నీరు ముంచెత్తింది...అసలేం జరుగుతుందో అర్థమయ్యేలోపే ఉపద్రవం ముంచుకొచ్చింది..ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు తోడు వరద నీరు పెరిగిపోవడంతో కాలువల, చెరువుల కట్టలు తెగిపోయి గ్రామాలు, కాలనీలను ముంచెత్తాయి... దూప్‌సింగ్ తండా పూర్తిగా జల దిగ్బంధంలో చిక్కుకుంది. గ్రామాలకు వెళ్ళే రహదారులు ఊచకోతకు గురై రాకపోకలు నిలిచిపోయాయి. మెదక్ శివారులోని పుష్పలవాగు, పసుపులేరు ఉధృతంగా ప్రవహిస్తోంది.. జిల్లా సరిహద్దులోని పోచారం ప్రాజెక్టుకు సామర్థ్యానికి మించి వరద రావడంతో ప్రమాద ఘంటికలు మోగించింది. ఎల్లాపూర్ వద్ద మంజీరా ఉధృతంగా ప్రవహిస్తూ బ్రిడ్జిపై నుండి వరద ప్రవహించడంతో రాకపోకాలు నిలిపివేశారు. ఏడుపాయల వనదుర్గామాత ఆలయం పూర్తిగా వరద పోటుకు జలదిగ్బంధంలో చిక్కుకుంది. రామాయంపేట పట్టణంలోని పలు కాలనీలు జలమయమయ్యాయి. దీంతో ప్రజల అవస్థలు వర్ణణాతీతంగా మారాయి..అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు. ఎస్‌డీఆర్ఎఫ్, సీఆర్‌డీఎఫ్ బృందాలు సహాయక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు.. బూర్గుపల్లికి చెందిన ఓ గర్భిణీనికి పురిటి నొప్పులు రావడంతో స్ట్రెచర్ సహాయంతో సీఆర్‌డీఎఫ్ బృందాలు ఆసుపత్రికి తరలించాయి.. బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్‌రావు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రాజ్‌పేట, బూర్గుపల్లిలో కొట్టుకుపోయిన కల్వర్టులను పరిశీలించారు. వర్ష బీభత్స పరిస్థితిని సమీక్షించేందుకు జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఎప్పటికప్పుడు సమీక్షించి అధికారులను ఆదేశించారు. అలాగు సాయంత్రం సీఎం ఏరియల్ సర్వేలో భాగంగా హెలిక్యాప్టర్‌లో మెదక్ చేరుకొని అధికారులతో సమీక్ష నిర్వహించారు. తక్షణ సాయం కింద రూ.కోటి విడుదల చేయడమే కాకుండా నష్టపరిహారం కోసం యుద్ధప్రాతిపదికన ప్రతిపాదనలు తయారు చేయాలని చీఫ్ సెక్రటరీ రామకృష్ణరావును ఫోన్‌లో ఆదేశించారు.

(ప్రత్యేక ప్రతినిధి / మెదక్ ప్రతినిధి / మెదక్-సిరిన్యూస్)

## ప్రజలు అధైర్య పడొద్దు



- ఇప్పటికే జిల్లాకు కోటి రూపాయలు వరద సహాయం
- అత్యధిక నిధుల మంజూరుకు ప్రభుత్వం సిద్ధం
- మంత్రి గడ్డం వివేక్

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పరామర్శ

- మంత్రి దామోదర్ నరసింహ



## వరద ప్రభావిత ప్రాంతాలపై చిత్తశుద్ధి లేదు

హెలికాప్టర్ ద్వారా ప్రాణాలు బ్రతికేవి

- వరద నివారణ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం
- మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు



## ప్రజల బాధలు ప్రభుత్వానికి పట్టవా

- ప్రజలు కనీస వసతులు కల్పించని ప్రభుత్వం
- కోతకు గురైన వంతెనలు, రోడ్లు
- మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



## సహాయక చర్యలు అంతంతే

- మంత్రి వచ్చి తక్షణ సాయం కింద కోటి ప్రకటించడం విడ్డూరం
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు





# ఏడుపాయల ఆలయం జలదిగ్బంధం

- 14 రోజులుగా మూతపడిన ప్రధాన ఆలయం
- ఏడుపాయలలో కొనసాగుతున్న వరద
- ఉత్సవ విగ్రహం వద్ద భక్తుల దర్శనాలు

**పాపన్నపేట ఆగస్టు 28 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా నాగుసానిపల్లి లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గా భవాని ఆలయం గత 14 రోజులుగా మంజీరా వరద నీటితో పూర్తిగా చుట్టుముట్టబడింది. మంజీరా నదిలో వరద ఉధృతి ఇంకా కొనసాగుతుండటంతో, భక్తులకు ప్రధాన ఆలయంలోకి దర్శనం కల్పించడం సాధ్యం కావడం లేదు. గత సోమవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలకు, సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడంతో ఆలయం చుట్టూ భారీగా వరద నీరు ప్రవహించడంతో ఆలయ అధికారులు ముందు జాగ్రత్తగా వన దుర్గభవాని అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురం వద్ద ఏర్పాటు చేశారు. గత రెండు వారాలుగా భక్తులు అక్కడే అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. సాధారణంగా వరదల సమయంలో ఆలయం జలదిగ్బంధంలో చిక్కుకోవడం సర్వసాధారణమే అయినా, ఇంత సుదీర్ఘ కాలం పాటు దర్శనాలు నిలిచిపోవడం అరుదు. వరద నీరు తగ్గిన తర్వాతే ప్రధాన ఆలయంలో తిరిగి దర్శనాలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.అని ఆలయ కార్యనిర్వాన అధికారి చంద్రశేఖర్ తెలిపారు.



# భారీవర్షాలకు జలప్రళయం

- వేలాది ఎకరాల పంట నష్టం
- రాకపోకలు స్తంభించాయి
- బయటి ప్రపంచంతో తెగిపోయిన సంబంధాలు







**పాపన్నపేట ఆగస్టు 28 (సిరి న్యూస్):** ఎడతెరిపి లేని కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలో జల ప్రళయం సంభవించింది. వాగులు, వంకలు పొంగిపొర్లడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం వర్షాల ఉధృతికి పోచారం ప్రాజెక్టు తెగిపోయే ప్రమాదం ఏర్పడడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కానీ ఇది ఆలస్యంగా తీసుకున్న నిర్ణయమని ప్రజలు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి హడావుడిగా ఆరేపల్లి గ్రామ ప్రజలను యూసుపేట పాఠశాలకు తరలించారు. ప్రాజెక్టు సామర్థ్యాన్ని అంచనా వేయడంలో అధికారులు విఫలమయ్యారని, వారి ముందుచూపు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజలు మండిపడుతున్నారు. రోడ్లు జలమయం, బాహ్య ప్రపంచంతో తెగిపోయిన సంబంధాలు మంజీర నది వరద ఉధృతికి ఎల్లాపూర్ బ్రిడ్జి మునిగిపోవడంతో మెదక్, పాపన్నపేట మండలాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పలు గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. వరద ధాటికి మండలంలోని కొన్ని రోడ్లు కొట్టుకుపోయి దెబ్బతిన్నాయి గ్రామాల్లో పాత ఇళ్లు కూలిపోవడంతో నిరాశ్రయుల సంఖ్య పెరిగింది. పాపన్నపేట నామాపూర్ కొత్తపల్లి చెరువు కుంటలు ప్రమాదకర స్థాయిలో నిండి తెగిపోయే ప్రమాదం ఉన్న చెరువు గుంటలకు ముందస్తు జాగ్రత్తగా గండి పెట్టి చెరువు కుంటలు ప్రమాదానికి గురికాకుండా చేశారు.



## రైతులకు భారీ నష్టం,

భారీ వర్షాల కారణంగా మంజీరా నది ఉగ్రరూపం దాల్చింది. నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల మంజీరా నది పరీవాహక ప్రాంతంలోని వేలాది ఎకరాల వ్యవసాయ భూములు నీట మునిగాయి. వరి, ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పంట నష్టంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులకు ఆర్థిక సహాయం అందించాలని ప్రజలు మరియు రైతులు కోరుతున్నారు.









# వరద ప్రభావిత ప్రాంతాలపై చిత్తశుద్ధి లేదు

## హెలికాప్టర్ ద్వారా ప్రాణాలు బ్రతికేవి

- మూసీ సుందరీకరణపైనే ఉన్నచిత్తశుద్ధి
- వరద నివారణ చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం
- నిజాంసాగర్ గేట్లు ముందుగానే ఎత్తుంటే...
- బ్యాక్ వాటర్ ఇంతగా రాకుండా ఉండేవి
- భారీవర్షాలు కురుస్తున్న నిద్రావ్యవస్థలోనే జిల్లా యంత్రాంగం
- త్రాగునీరు, ఆహారంను సైతం అందించలేని దౌర్భాగ్య దుస్థితి
- మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు

**మెదక్ ఆగష్టు 28 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లాలో మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఏర్పడిన వరద ప్రభావిత ప్రాంతాలు అయిన హావేళిఘణపురం మండలంలో బూర్గుపల్లి,వాడి రాజపేట్ గ్రామాల్లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లు గురువారం పర్యటించారు. వరదలో ఆటోలో కొట్టుకపోయి ఇద్దరు మరణించడం బాధాకరంమన్నారు.గంటల పాటు ఎదురుచూసినా సాయం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇద్దరు గల్లంతు అయి ప్రాణాలు కోల్పోయారని అన్నారు.వరదలో కొట్టుకపోయి చనిపోయిన సత్యనారా యణ మృతుదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల ను ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... రా ష్ట్ర ప్రభుత్వం వరద నివారణ చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందని వరద నివారణ చర్యలు చేపట్టాక ఇద్దరు యువకులు మరణించడం దురదృష్టకరమన్నారు. రాజుపేట గ్రామానికి చెందిన సత్యనారాయణ, యాదగౌడ్ ఇద్దరి ఆటోలో మెదక్ లో ఉన్న వాళ్ల పిల్లలను తీసుకురావడానికి బయలుదేరారు.మార్గమధ్యలో వరద ఉధృతి ఎక్కువగా కావడంతో వరదలో ఆటో కొట్టుకపోయి ఒక కరెంటు స్తంభానికి ఇద్దరు పట్టుకున్నారు.ఆ కరెంట్ స్తంభం పైనే మూడు నాలుగు గంటల నుండి జిల్లా యంత్రానంగానికి సమాచారం ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకర మన్నారు.వరద ఉధృతి ఎక్కువ కావడంతో కరెంటు స్తంభం కొట్టుకపోవటంతో వీళ్ళిద్దరూ చనిపోయారు.ఇలాంటి సమయంలో హెలికాప్టర్ ద్వారా గాని ఎస్ డి ఆర్ ఫ్ బృందాల ద్వారా గాని వాళ్ళ ప్రాణాలను కాపాడే అవకాశం ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేయలేక పోవుకోవడంతో వాళ్ళు ప్రాణాలు కోల్పోయారన్నారు. నిన్న గవర్నమెంట్ చర్యలు భాగంగా హెలికాప్టర్ తెప్పిస్తే ఇద్దరి ప్రాణాలు కాపాడి అవకాశం ఉండేదని. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం ముందస్తు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం అని అన్నారు.నిజాంసాగర్ కు వచ్చిన వరద ఉధృతిని గేట్ల ద్వారాఎత్తి దిగువకు వదిలేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని,ఈ బ్యాక్ వాటర్ వలన ఈ గ్రామాలలో పంట నష్టం తీవ్రంగా జరిగిందన్నారు.వాడి గ్రామం నుండి రాజపేట వరకు మార్గమధ్యలో రోడ్డు ధ్వంసం అయ్యింది,కరెంటు స్తంభాలు విరిగి రోడ్లపై పడ్డాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రివ్యూ పెట్టి పరిస్థితిని కనుక్కోవాల్సింది పోయి ముసినది సుందరకరణ రివ్యూ పెట్టడంపై మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు అంటే రాష్ట్ర ప్రభుత్వానికి లెక్కలేకుండా పోయిందన్నారు.రెండు రోజులుగా హవెలి ఘనపూర్ మండలంలో ఐదు గ్రామాలకు విద్యుత్ సరఫరా,త్రాగునీటి వసతి కూడా లేదు. ఇలాంటి గ్రామాలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రజలకు తాగడానికి త్రాగునీటిని తినడానికి భోజనం వసతులు ఏర్పాటు చేయాలని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందిం చి ఇలాంటి పరిస్థితులలో ఒక హెలికాప్టర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.రాష్ట్ర మంత్రులకు ముఖ్యమంత్రులకు బీహార్ ఇతర రాష్ట్రాలు తిరగడానికి హెలికాప్టర్ వస్తుంది కానీ ప్రజల ప్రాణాలు కాపాడడానికి హెలికాప్టర్ రాకపోవడం దురదృష్టకరమన్నారు.ఈ వరదల్లో నష్టం జరిగిన ప్రతి రైతుకు ఎకరాకు 25000 ఆర్థిక సాయం అందించాలని, వరదలో ఇద్దరు చనిపోయిన సత్యనారాయణ,యాదగౌడ్ కుటుంబానికి చెరో 25 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా దూప్సి సింగ్ తండా ప్రజలు రెండు రోజుల్లో వాటర్ లోనే ఉన్నారని త్రాగడానికి త్రాగు నీటిని తినడానికి భోజన సౌకర్యం కల్పించాలని అన్నారు.ఎస్డి ఆర్ ఎఫ్ బృందం ద్వారా యాదగౌడ్ శవాన్ని వెతికి వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగించాలని కోరారు.వీరితోపాటు మాజీ సర్పంచ్ చెన్నా గౌడ్,యామి రెడ్డి ,సాయ గౌడ్,నాయకులు బిక్షపతి రెడ్డి ,హన్మంత్ రెడ్డి ,సిద్దిరాంరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి , సాప.సాయిలు , శ్రీనివాస్ ,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగ నరేందర్,జీవన్ రావు కార్యకర్తలు పాల్గొన్నారు.






# జాతీయ రహదారి జలమయం

- కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు

**నార్సింగి, ఆగస్టు 28 (సిరి న్యూస్) :** ఏకధాటిగా కురుస్తున్న వర్షాల తో మండల వ్యాప్తంగా బుధవారం పలు సంఘటనలు చోటు చేసుకున్నాయి. అన్ని వాగులు, వంకలు, చెరువులు పొంగి పొర్లుతున్నాయి. మంగళవారం నుంచి కురుస్తున్న వర్షాలు మండల వ్యాప్తంగా గురువారం ఉ 7 గం (24 గం లలో) వరకు అతి భారీగా 14.2 సెం.మీ నమోదు అయ్యింది. రోడ్డు పై నీరు నిలవడంతో జాతీయ రహదారి 44 పై వడ్డెర కాలనీ వద్ద కారు బోల్తా పడి ప్రమాదం సంభవించింది. మండల కేంద్రంలో వర్షాలకు పలు ఇళ్లు కూలిపోయాయి. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి తహసీల్దార్ గ్రేస్ బాయి, ఎంపీడీఓ ఆనంద్, ఈఓ నాగభూషణం లకు ఇల్లు కూలిన విషయాన్ని ఫోన్ లో తెలిపి సహాయక చర్యలు తీసుకోవాలని కోరారు. శంఖాపూర్ లో వర్షం వల్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లో సమస్య ఏర్పడి మంగళవారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచి పోయి గ్రామమంతా అంధకారం ఏర్పడింది. ట్రాన్స్ఫార్మర్ నీటిలో మునిగి ఉండి, నీరు ప్రవహిస్తున్నా లెక్క చేయకుండా స్థానిక విద్యుత్ లైన్ మెన్ ఖాజా సాహసంతో ఈదుకుంటూ వెళ్లి



ట్రాన్స్ఫార్మర్ పైకి ఎక్కి మరమ్మత్తులు నిర్వహించి విద్యుత్ సరఫరా ను పునరుద్ధరించారు. ఖాజా ఏంతో సాహసం తో వృత్తి ధర్మాన్ని నిర్వర్తిహించడం పట్ల సర్వత్రా ప్రశంసలు అందుకున్నాడు. పెద్ద తాండా లో ఉదయం పొలాలకు వెళ్ళిన వారు, తిరిగి వస్తుండగా స్థానిక గుర్మన్ కుంట పొంగి పోర్లడం తో చిక్కుకున్నారు. స్థానికులు జేసీబీ సహాయం తో వారిని గ్రామానికి చేర్చారు. పట్టణ కేంద్రంలోని కోళ్ల ఫారం లో నీరు చేరడం తో కోళ్లు మృతి చెంది నష్టం వాటిల్లింది. తహాశీల్దార్ గ్రేస్ బాయి, ఆర్.ఐ శ్రీధర్ మండల గ్రామాలను సందర్శిస్తూ పరిస్థితులను పర్యవేక్షించారు. ఏకధాటిగా కురుస్తున్న కుండ పోత వర్షానికి వల్లభాపూర్ అటవీ ప్రాంతం లోని చెరువు, వాగులు పొంగడంతో నీరు వల్లభాపూర్ వద్ద జాతీయ రహదారి 44 పై ఉదయం నుంచే భారీగా నీరు ప్రవహిస్తుండడం తో వాహనాల రాకపోకలకు ఉదయం నుంచి సాయంత్రం దాదాపు 4 గం వరకు అంతరాయం ఏర్పడింది. కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది. స్థానిక ఎస్ఐ బీమరి సృజన సిబ్బంది తో కలిసి గంటల కొద్దీ శ్రమించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట సీఐ వెంకటరాజు గౌడ్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు.









# ప్రజల బాధలు ప్రభుత్వానికి పట్టవా

- పునరావాసం కల్పించి.. సౌకర్యాలు మరిచి
- తల్లడిల్లుతున్న ప్రజలు కనీస వసతులు కల్పించని ప్రభుత్వం
- కోతకు గురైన వంతెనలు, రోడ్లు, పంటలు
- భారీగా నష్టపోయిన ప్రజలు
- మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ ఆగష్టు 28 (సిరి న్యూస్) :** ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మెదక్ జిల్లాలో వాగులు వంకలు పొంగిపొరుగుతున్న నేపథ్యం లో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా రెండు రోజులుగా ఏరియల్ సర్వే చేశారు.మెదక్ నుండి శివాయపల్లి మక్త భూపతిపూర్ తిమ్మానగర్ వెళ్లే వంతెన వరద ఉధృతికి కోతకు గురైన బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం హవెలిఘనపూర్ మండలం సర్ధన గ్రామాన్ని వరద ముంపు ప్రాంతంగా గుర్తించిన అధికారులు గ్రామ ప్రజలను మెదక్ పట్టణంలోని జికేఆర్ గార్డెన్ లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి వారిని అక్కడికి తరలించగా,వారిని పరామర్శించి మాట్లాడారు.అక్కడ ఉన్న ప్రజలు మాట్లాడుతూ మమ్మల్ని మా గ్రామం నుండి జికేఆర్ గార్డెన్ కు తరలించారు.కానీ కనీస వసతులు కల్పించలేదాని అని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అక్కడి నుండే అధికారులతో మాట్లాడి వసతులు కల్పించాలని ఆదేశించారు.అనంతరం దంతేపల్లి కాట్రియల్, కొచ్చేరువు తండా చెరువులు వరద ఉధృత్రికి తెగిపోయి. ఆ వరద నీటి ప్రవాహం మెదక్ నుండి శివాయపల్లి వెళ్లే దారిలో బ్రిడ్జ్ కోతకు కురికావడంతో రాకపోకలు నిలిచిపోయాయన్నారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.ముప్పులో ఉన్న సర్ధన గ్రామ ప్రజలను బుధవారం రాత్రి మెదక్ జికేఆర్ గార్డెన్ కు తరలించారు కానీ ప్రభుత్వం ఆ గ్రామ ప్రజలకు సరైన వసతులు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైయిందన్నారు. భారీగా పడుతున్న వర్షాలకు చలికి,వణుకుతున్న ప్రజలకు దుప్పట్లు ఏర్పాటు చేయలేకపోయారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల బాధలు ప్రభుత్వానికి పట్టడం లేదాని ఆగ్రహం వ్యక్తం చేశారు. పునరావాసం కల్పించారు కానీ సౌకర్యాలు మర్చిపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. పోచారం ప్రాజెక్టు సేఫ్ గా ఉండటం వలన సరన ప్రాంత ప్రజలకు ముప్పు తప్పడంతో కలెక్టర్ గారితో ఫోన్ లో మాట్లాడి సర్ధన ప్రజలను వారి గ్రామానికి పంపవలసిందిగా కోరారు. శివయ్యపల్లి మక్త భూపతిపూర్ తిమ్మానగర్,గ్రామాలకు అదేవిధంగా హవెలిఘనపూర్ మండలంలోని తిమ్మాయిపల్లి, బ్యాతోల్,ధూప్ సింగ్ తండా, రాజపేట్,కాప్రాయపల్లి గ్రామ ప్రజలకు త్రాగడానికి త్రాగునీరు, భోజన సౌకర్యా లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవసరమైతే హెలికాప్టర్ ద్వారా కూడా ప్రజలకు త్రాగునీరు, భోజన సౌకర్యం అందించాలని కోరారు.వరద ఉధృతికి రోడ్లు, కోతకు గురైన రాకపోకలు బంద్ అయిన గ్రామాలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి త్రాగునీటి ఎలక్ట్రిసిటీ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరితోపాటు మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజగౌడ్,న్యాయవాది జీవన్ రావు,మాజీ ఏఎమ్ సి చైర్మన్ గంగ నరేందర్,జుబేర్ అహ్మద్, ఫాజిల్,నాయకులు కిష్టయ్య,మోహన్, బాలయ్య,సిద్దిరాములు, రాంచంద్రరెడ్డి,సతీష్ రావు,రవి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు భీమరి కిషోర్,జయరాజ్,ఆర్ కె శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



## వాగు దాటుతుండగా ఇద్దరు గల్లంతు



**మెదక్ ఆగష్టు 28 (సిరి న్యూస్) :** హాస్టల్లో ఉన్న తమ పిల్లలను తీసుకురావడానికి వెళ్లి నీటిలో గల్లంతైన ఘటన హావేలి ఘనపూర్ మండల పరిధిలో జరిగింది.వాడి-రాజ్ పేట గ్రామాల మధ్య ఉన్న గంగమ్మ వాగు దాటుతుండగా ఆటో తో సహా గల్లంతయ్యారు.రాజ్ పేట గ్రామానికి చెందిన బెస్త సత్యనారాయణ,(29) దామరంచ యాదగౌడ్(30) ఇద్దరు కలిసి హాస్టల్ ఉన్న తమ పిల్లలను తీసుకురావడానికి ఆటోలో బయలుదేరారు.గ్రామ శివారులో ఉన్న గంగమ్మ వాగు బ్రిడ్జి పైనుండి మోస్తారుగా ప్రవహిస్తుందని,అదే ఆటోలో ముందుకు కదలారు.ఒక్కసారిగా వరద ఉదృతి పెరగటంతో ప్రవహిస్తున్నటువంటి నీటిలో కొట్టుకపోగా సుమారు నాలుగు గంటల పాటు కరెంటు స్తంభం ఎక్కిసహాయం కోసం ఎదురు చూస్తూ ప్రాణాలతో కొట్టుమిట్టాడారు.దురదృష్టావశత్తు చివరకు స్తంభం కూడా వరద తాకిడికి కొట్టుకుపోగా ఇద్దరు నీటిలోనే గల్లంతయిపోయారు.జలర్లు ఎన్డిఆర్ఎఫ్ బృందం సహాయంతో గురువారం సత్యనారాయణ మృతదేహం లభ్యమైంది.యాదగౌడ్ మృతదేహం కోసం గాలిస్తున్నారు.మృత దేహాన్ని బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి హరీష్ రావు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి,కొత్త ప్రభాకర్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్ తో కలిసి పరామర్శించారు.





గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ దుబ్బాక లో పర్యటించడం జరిగింది. దీనిలో భాగంగా వనమహోత్సవం చెట్లను పరిశీలించడం జరిగింది , 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్ ని తనిఖీ చేసి అటెండెన్స్ రిజిస్టర్ ను చెక్ చేయడం జరిగింది మరియు హాస్పిటల్లో జరుగుతున్న వైద్యం గురించి ఆరా తీసి పలు సూచనలు తెలియజేయడం జరిగింది, దుబ్బాక పట్టణంలో 15వ వార్డు నందు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి జిల్లా నందు దుబ్బాక పట్టణం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వెనకబడి ఉంది అని తెలపడం జరిగింది, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు తొందరగా కావడానికి పలు సూచనలు తెలియజేసినారు, దుబ్బాక రామసముద్రం కట్ట పక్కనగల నీరు ప్రవహించడం పరిశీలించడం జరిగింది, ఇందులో దుబ్బాక పట్టణ మున్సిపల్ కమిషనర్ కళ్యాణ రమేష్, దుబ్బాక తహసీల్దార్ సంజీవ్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొనడం జరిగింది

# సహాయక చర్యలు అంతంతే

- మంత్రి వచ్చి తక్షణ సాయం కింద కోటి ప్రకటించడం విడ్డూరం
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**మెదక్ ఆగష్టు 28 (సిరి న్యూస్) :** గత రెండు రోజులుగా భారి వర్షాలు కురువడంతో మెదక్ పట్టణం తో పాటు హవెళి ఘనపూర్ మండలం అతలాకుతలం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు అంతంత మాత్రమేనని ప్రజలకు సరైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.గురువారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముంపు ప్రాంతాలను పర్యటించారు.పాతూర్ సబ్ స్టేషన్ ను వెంటనే పునారిందరించాలన్నారు. పాతూర్,కొచ్చేరువు తండా,గంగాపూర్, శమ్నపూర్, రరాయిన్ పల్లి గ్రామా లు విద్యుత్ సరఫరా లేక తీవ్ర అవస్థలు పడుతున్నార న్నారు. విద్యుత్ శాఖ అధికారులు DE తో మాట్లాడి సాయంత్రంలోపు సింగల్ ఫేస్ కరెంట్ ఇస్తామన్నారు.బ్యాతోల్, తిమ్మాయి పల్లి రోడ్డు కొట్టుక పోవడం తో ఆక్కడే ఉన్న పంచాయతీ రాజ్ అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో బ్యాతోల్, తిమ్మాయిపల్లి రోడ్లు పునరుద్దరణ కావాలని అదేసించారు.NH 765D జాతీయ రహదారి, హవెళి ఘనపూర్ నక్క వాగు వద్ద రోడ్డు మెదక్ లెప్రసీ హాస్పిటల్ వద్ద వంతెనలు ఇంజనీర్ల వైఫల్యంతోనే రోడ్డు కొట్టుక పోయిందని,నేషనల్ హైవే అధికారులతో మాట్లాడారు. బూర్గుపల్లి చెరువు తెగిపోవడం తో చెరువును ఆనుకోని ఉన్న వంతెనను పరిశీలుంచారు.విధుల్లో ఉన్న NDRF మరియు SDRF బృందలతో మాట్లాడి అక్కడి పరిస్థితి సమీక్షించారు.వారికి కావాల్సిన ఎటువంటి సహాయం అయినా అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తానని తెలిపారు.అక్కడినుండి స్థానికుల సహకారంతో మూడు వాహనాలు ఏర్పాటు చేసుకొని వాడి-రాజీపేట మధ్యలో పోచారం డాంలోకి వచ్చే గంగమ్మ వాగును పరిశీలించి, నిన్న వచ్చిన వరదా ఉద్రుతికి కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలించారు,అక్కడ నిన్న ప్రమాదవషత్తు 12 మంది వరదలో చిక్కుకొనగా వంతెన పైన ఉన్న 10 మందిని NDRF బృందం రక్షించరన్నారు. సత్యనారాయణ మరియు యాదగౌడ్ గల్లంతు అవ్వగా ఈ రోజు సత్యనారాయణ మృతదేహం లభించగా, యాదగౌడ్ జాడ దొరకలేదన్నారు. వారి కుటుంబ సభ్యలను పరామర్శించి ధైర్యం చెప్పారు. NDRF,SDRF బృందాలు నదిలోకి వెళ్లి వాగులో గాలించే తీరును పరిశీంచారు.వారీ ఇద్దరి గల్లంతు కు ఈ రాష్ట్ర ప్రభుత్వంమే కారణం అని మండి పడ్డారు.దుప్సింగ్ తండా గంగమ్మ వాగు ఉదృతంగా ప్రవహించడంతో ఈ గ్రామం రాక పోకలు బంద్ కాగా మూడు రోజుల నుండి విద్యుత్ లేక అక్కడి ప్రజలు అవస్థలు పడుతున్నారు,వారితో ఫోన్ లో మాట్లాడి అక్కడి వారికి సైగలతో మీకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.ఎప్పుడు వరదలు వచ్చిన దుప్ సింగ్ తండా, కాప్రాయాపల్లి గ్రామాలకు రోడ్డు మార్గాలు ఉండవని, వంతెలను ఏర్పాటు చేస్తామని 12 ఏళ్లుగా అందరు హామీలిచ్చి వెళ్తున్నారు తప్ప వంతెన నిర్మాణం చేపట్టలేదని వాపోయారు. గాజిరెడ్డిపల్లి,బూర్గుపల్లి రోడ్డు కూడ కొట్టుకుపోయిందని గాజిరెడ్డిపల్లి వాసులు వచ్చి ఎంపీ రఘునందన్ రావు గారికి వివరించారు.సర్దన గ్రామం, పోచారం ప్రాజెక్ట్ ప్రమాదంలో ఉన్నందున అక్కడి ప్రజలు మెదక్ GKR గార్డెన్ లో ఉన్నందున వారిని పరామర్శించారు.మెదక్ లో పిల్లికోటల్ వద్ద పుష్పల వాగును అనుకోని ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ మొత్తం నీట మునగగా దానిని వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలనీ అధికారులకు సూచించారు. అత్యవసర రోడ్లకు ప్రతిపాదనలు చేశారు బూర్గుపల్లి, వాడి,గుండారం రోడ్డు PR నుండి R&B పరిధిలో తీసుకొని డబుల్ రోడ్డు ఏర్పాటు,వాడి నుండి రాజీపేట, కొత్తపల్లి,పోల్కంపేట వరకురోడ్డు ఏర్పాటు చేయాలనీ, కప్రాయిపల్లి,దుప్సింగ్ తండాకు వరదను తట్టుకునే స్థాయిలో వంతెనలు, మరియు హవెళి ఘనపూర్ నుండి తిమ్మాయిపల్లి రోడ్డు ఘనపూర్ పెద్దవాగు వంతెన, బ్యాతోల్ రోడ్డు వంతెనలకు ప్రతిపదనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ జిల్లా నాయకులు ఎమ్ఎల్ఎన్ రెడ్డి, నందారెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు మందాపురం సతీష్,కల్కి నాగరాజు,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# విపత్కర పరిస్థితుల్లో యుద్ధ సైనికులు మీరే..

- అధికారులు, యువత సైనికులుగా పనిచేయడం అభినందనీయం : ఎంపీ రఘునందన్



**నార్సింగి, ఆగస్టు 28 (సిరి న్యూస్) :** ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలో ఏర్పడ్డ విపత్కర పరిస్థితులలో యుద్ధ సైనికులుగా పని చేసిన మండల అధికారులు, మండల యువకులు, బీజేపీ నాయకులకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు అభినందించారు. గురువారం మండలంలో ఎంపీ పర్యటించి వల్లభాపూర్ వద్ద జాతీయ రహదారి 44 పై, నార్సింగి-మీర్జాపల్లి రోడ్డు, వరద ఉధృతికి నీట మునిగిన, ఇసుక మేటలు గా మారిన పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న అతి భారీ వర్షాల కు రోడ్లు తెగడంతో పాటు పంట పొలాల లో పంట నీట మునగడం తో పాటు వరదకు వచ్చిన ఇసుక పొలాలలో మేటలు వేసిందని, రెవెన్యూ, వ్యవసాయ అధికారుల ప్రాధమిక అంచనాల మేరకు ఒక్క నార్సింగి మండలం లోనే 260 ఎకరాలలో పంట నష్టం జరిగిందని అన్నారు. మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ దగర జాతీయ రహదారి 44 పై వరద నీటి ప్రవాహానికి కట్టిన కల్వర్ట్ చిన్నగా ఉండడం, నీటి ఉదృతి ఎక్కువగా ఉండడం తో రోడ్డు తెగి రహదారి పై ప్రయాణించే వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని అన్నారు. పోలీస్, రెవెన్యూ అధికారులతో పాటు మండల యువత, బీజేపీ నాయకులు కలిసి కట్టుగా సమస్యను పరిష్కరించారని, ఇది హర్షించదగ్గ విషయమని, వారికి ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ రహదారి అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే రోడ్డు మరమ్మత్తు నిర్వహించాలని ఆదేశించారు. మరో 24 గం వర్షాలు ఉన్నాయన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలను మానుకోవాలని సూచించారు. విద్యుత్ అధికారులు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ఒక వేళ విద్యుత్ సరఫరా లైన్ లు తెగితే వెంటనే సరఫరాను నిలిపి వేయాలని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. మండలంలో ఇళ్లు కూలయన్న విషయం తన దృష్టికి వచ్చిందని, రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించి వారికి నష్ట పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. పూరి పాకలు, గుడిసెలు, పెంకుటిళ్ళలో ఉన్న వారిని రెవెన్యూ అధికారులు స్లాబ్ ఇండ్లలో, కమ్యూనిటీ హాల్లకు తరలించాలని, కురుస్తున్న వర్షాలకు ఇండ్లు కూలితే పూడ్చుకోలేని నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఉదయం కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ బీజేపీ తెలంగాణ ఎంపీ లతో రాష్ట్ర పరిస్థితుల పై చర్చించారని, కేంద్ర ప్రభుత్వం తరపున కూడా ఆదుకునేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. బీజేపీ నేతలు క్షేత్ర స్థాయిలోనే ఉండాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశించారని, పార్టీ నేతలు క్షేత్ర స్థాయిలో ఉండి ప్రజలకు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ గ్రేస్ బాయి, ఎస్ఐ బీమరి సృజన, ఎంపీడీఓ ఆనంద్, ఆర్.ఐ శ్రీధర్, పీఆర్ ఏఈ అభినవ్, ఇరిగేషన్ ఏఈ సాయి కిరణ్, ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, విస్తరణ అధికారినులు విజృంభణ, దివ్య, నార్సింగి ఈఓ నాగభూషణం, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.







# ప్రజలు అధైర్యపడొద్దు

- పాలన యంత్రాంగం అండగా ఉంటుంది
- ఇప్పటికే జిల్లాకు కోటి రూపాయలు వరద సహాయం
- అత్యధిక నిధుల మంజూరుకు ప్రభుత్వం సిద్ధం
- హవేలీఘనపూర్ బాధితులకు పరామర్శ
- వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి విపత్తు నిర్వహణ ఆర్మీ బృందాలు క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగాయి
- భారీ వర్షాలు వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు,కల్వర్టులు,వంతెనలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాం
- రాష్ట్ర కార్మిక,మైనింగ్ శాఖ, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మెదక్ ఆగష్టు 28 (సిరి న్యూస్) :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, వరద సహాయక చర్యలపై ఇప్పటికే కోటి రూపాయలు మంజూరు చేశామని అత్యధిక నిధుల మంజూరుకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ప్రత్యేక అధికారి డాక్టర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్,ఇతర శాఖల జిల్లా అధికారులతో మెదక్ జిల్లా భారీ వర్షాలు వరదలు సహాయక చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒరిస్సాలో ఏర్పడిన ఉపరితల ద్రోని వలన మెదక్ జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్నాయన్నారు.40 సంవత్సరాలలో మెదక్ జిల్లాలో ఇంత మేరకు అత్యధిక భారీ వర్షపాతం చూడలేదన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వరదల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని తక్షణ సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించినట్లు వివరించారు. పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు జిల్లా యంత్రాంగం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వరద నీరు చేరి బిల్డింగ్ పైకి చేరుకున్న ప్రజలను హెలికాప్టర్ ద్వారా తరలించాలని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనపల్లి రోహిత్ రావు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. వాతావరణ ప్రతికూల ప్రభావంతో హెలికాప్టర్ వెళ్లలేని పరిస్థితి నెలకొందని చెప్పారు.విపత్తు నిర్వహణ బృందం సహాయక చర్యలు నిమగ్నమై వారిని పునరావస కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ సమయంలోనైనా మెదక్ జిల్లాకు రావడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జిల్లా అధికారులు ఎలాంటి సమస్యనైనా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతామని వివరించారు. అనంతరం ఇరిగేషన్ వ్యవసాయ శాఖ,పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి శాఖల వారీగా వరద నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు హవెలి ఘనపూర్ మండలంలో నీట మునిగిన గ్రామాలను సందర్శించి వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతి విపత్కర పరిస్థితిలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి జిల్లా పాలన యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు.మెదక్ జిల్లాలో భారీ వర్షాలు వరద ఉధృతిపై హవేలి ఘనపూర్ మండలం జలదిగ్బంధంలో చిక్కుకుందని అత్యధికంగా 300 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయిందని తెలిపారు.పాపన్నపేట నిజాంపేట్ శంకరంపేట్, రామాయంపేట మండలాల్లో 200 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయిందన్నారు. ఎస్డిఆర్ఎఫ్ (03) బృందాల సిద్ధంగా ఉన్నాయని,40 మంది ఆర్మీ బెటాలియన్ రంగాల్లో ఉందన్నారు,రామాయంపేటలో వరద ఉధృతి వలన మిషన్ భగీరథ పైప్లైన్ డ్యామేజ్ అవ్వడం జరిగిందని వెంటనే పునరుద్దరించడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్ ,రోడ్లు భవనాల శాఖ, ఇరిగేషన్ వరద నష్టాలను శాఖలు. తాత్కాలిక మరమ్మత్తులపై దృష్టి సారించారని,వరద ఉధృతి తగ్గిన వెంటనే శాశ్వత మరమ్మత్తులపై చర్యలు చేపడతామన్నారు. ఆర్డీవోలు మండల ప్రత్యేక అధికారులు,పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలకు నిమగ్నమై ఉందన్నారు.అనంతరం మంత్రి పునరావాస కేంద్రాలలో ప్రజల సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు,హెల్త్ క్యాంపు ను సందర్శించి ఎటువంటి అనారోగ్య పరిస్థితి తలెత్తకుండా చికిత్సలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.











- కనీవిని ఎరుగని రీతిలో జిల్లా ముంచెత్తిన అతిభారీ వర్షాలు
- మంజీరా, హల్దీ, పోచారం ఉప్పొంగ డంతో మునిగిన గ్రామాలు
- ఇంకా జలదిగ్బంధంలోనే పలు గ్రామాలు..
- నిలిచిన విద్యుత్ సరఫరా
- తెగిన రోడ్లు, ఉప్పొంగిన కాలువలతో గ్రామాలకు రాకపోకలు బంద్
- వరద ప్రవాహానికి ఇద్దరు వ్యక్తులు గల్లంతు..
- సహాయక చర్యల్లో రెస్క్యూటీమ్స్
- జిల్లాలో ఏరియల్ సర్వే చేసిన సీఎం, మంత్రి, పీసీసీ ఛీఫ్
- ముంపు ప్రాంతాలను పర్యవేక్షించిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు
- పునరావాసాలకు ముంపు గ్రామాల ప్రజలు..
- ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నజిల్లా యంత్రాంగం
- వరుసగా రెండు రోజులు విద్యాసంస్థలు బంద్అ
- త్యవసరమైతే తప్పా ఎవరు బయటకు రావద్దు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



# అతలాకుతలం

**మెదక్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28 (సిరి న్యూస్) :** జిల్లా చరిత్రలోనే కనీవిని ఎరుగని రీతిలో మొట్టమొదటి సారిగా అతిభారీ వర్షాలు కురియడంతో మంజీరా నది, హల్దీ వాగు, పోచారం డ్యాంలు నిండి పొంగిపొర్లడంతో జిల్లాను ముంచెత్తాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామాలన్నీ జలమయమై వాగులు, వంకలు, కుంటలు, చెరువులు ఉప్పొంగి పలు గ్రామాల రహదారులు పూర్తిగా కొట్టుకుపోవడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు బంద్ కావడంతో పాటు మరి కొన్ని గ్రామాలు పూర్తిగా జలదిగ్బంధమయ్యాయి. అధికారులు అప్రమత్తమై 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు 40 మంది ఆర్మీ బెటాలియన్లతో సహాయక చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో గత మూడు రోజులుగా అతి భారీ వర్షాలు కురుస్తున్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డితో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్తో కలిసి జిల్లా పరిస్థితులపై ఏరియల్ సర్వే నిర్వహించి అనంతరం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో అధికారులతో సమీక్షించి ప్రస్తుత పరిస్థుతులను అడిగి తెలుసుకొని బాధితులకు అండగా నిలిచి ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజతో పాటు ఎస్పీ శ్రీనివాస్రావు, విపత్తు ప్రత్యేకాధికారి హరీష్లకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి గురువారం నాడు పలు గ్రామాలను పర్యటించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముంపు గ్రామాలను ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తు అవసరమైతే ప్రజలను పునరావాసాలకు తరలించాలని మంత్రి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఆదేశించారు. ముంపు బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి హామినిచ్చారు. జిల్లాలోని మంజీరా నది ఉగ్రరూపం దాల్చడంతో ఘనపూర్ ఆయకట్ట పూర్తిగా నిండి ఏడుపాయల వన దుర్గాభవాని ఆలయం జలదిగ్బమైంది. నది ప్రవాహంతో పాపన్నపేట మండలం ఎల్లాపూర్ బ్రిడ్జి పై నుండి వరద వెళ్లడంతో మెదక్-పాపన్నపేట రహదారిని మూసివేశారు. మంజీరా వరద ప్రభావంతో హవేళిఘనపూర్ మండలం సర్జన గ్రామాన్ని ఖాళీ చేయించి గ్రామస్తులను మెదక్ పట్టణంలోని పునరావాస కేంద్రానికి తరలించారు. అదే విధంగా కామారెడ్డిలో కురుస్తున్న భారీ వర్షాలకు పోచారం డ్యాం నిండి మెదక్- కామారెడ్డి జిల్లాల మధ్య జాతీయ రహదారి కొట్టుకుపోవడంతో రెండు జిల్లాల మధ్య పూర్తిగా రాకపోకలు బంద్ అయ్యాయి. జిల్లా సరిహద్దులోని రాజ్పేట్ వాగు వద్ద బేన సత్యనారాయణ, యాదాగౌడ్ అనే ఇద్దరు వ్యక్తులు గల్లంతై పోచారం డ్యాం వైపు కొట్టుకుపోయారు. గురువారం నాడు బేస సత్యనారాయణ మృతదేహం లభించగా, యాదాగౌడ్ కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం నాడు రాత్రి డ్యాంకు కుడి భాగంలో గండి పడడంతో దిగువన గల గ్రామాలైన జకన్నపేట, పోచారం గ్రామస్తులను అధికారులు అప్రమత్తం చేసి లోతట్టు ప్రాంతంలో నివాసం ఉన్న వారిని ఎత్తు ప్రాంతాలకు తరలించారు. పోచారం డ్యాం సేఫ్టీ అధికారులు గండీని పూడ్చే పనిలో నిమగ్నమయ్యారు. ఇక హల్దీ వాగు నిండి చెక్ డ్యాంలు పొంగిపొర్లడంతో పలు చోట్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇందులో వెల్దుర్తి, మెదక్ మధ్య రహదారిపై ఉన్న బ్రిడ్జి దెబ్బతిని రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అత్యాధికంగా కురుసున్న వర్షాలకు పలు




కార్యాలయాలతో పాటు సబస్టేషన్లు నీట మునగడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. దాదాపు వందకుపైగా గ్రామాలు జలమయం కావడంతో రవాణావ్యవస్థ పూర్తిగా నిలిచిపోయింది. ఉప్పొంగుతున్న వరదలతో పంటలు పూర్తిగా చెరువులను తలపిస్తున్నాయి. బుధవారం నాడు నార్సింగి మండలం వల్లభాపూర్ గ్రామ పరిధిలో గల 44వ జాతీయ రహదారిపై నీరు చేయడంతో హైదరాబాద్ - కామారెడ్డిల మధ్య పూర్తిగా రాకపోకలకు గంటల తరబడి అంతరాయం ఏర్పడి వాహనాలు నిలిచిపోగా అక్కన్నపేట-మెదక్ రైల్వే లైన్ శమ్నాపూర్ గ్రామం వద్ద వరద ప్రవాహానికి పాక్షికంగా దెబ్బతినడంతో కాచీగూడ-మెదక్ రైలు రద్దు చేసారు. జిల్లాలోని వర్షాభావ పరిస్థితులరిత్యా గురు, శుక్రవారాలు అన్ని విద్యాసంస్థలకు, కళాశాలలకు అత్యవసర సెలువును కలెక్టర్ ప్రకటించారు. జిల్లా ప్రజలు ఎవ్వరు అవసరం ఉంటే తప్పా బయటకు రావదని, వరద ప్రభావంతో ఇబ్బందులు ఎదురైతే కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.











# ప్రకృతి విపత్తు..

- ప్రభుత్వం అండగా ఉంటుంది
- సమస్యల పరిష్కారానికి అందుబాటులో అధికారులు
- సహాయక చర్యల్లో జిల్లా యంత్రాంగం పనితీరు అభినందనీయం
- నష్ట పరిహారానికి ప్రతిపాదనలు సిద్ధంచేయాలని సీఎస్ కు ఆదేశం
- జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని సమీక్షించాలి
- చిన్న సమస్య వచ్చినా అధికారులు వెంటనే స్పందించాలి
- సీఎం రేవేంత్ రెడ్డి





**మెదక్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28 (సిరి న్యూస్)** :భారీ వర్షాలు వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించి సహాయక చర్యలు ముమ్మరం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి ముఖ్యమంత్రి చేరుకొని అధికారులతో జిల్లాలో భారీ వర్షాలు, వరదలపై సమీక్షించారు. సీఎం మాట్లాడుతూ... ఆకస్మికంగా సంభవించేవే ప్రకృతి విపత్తులు అని అటువంటి విపత్తులు సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ఆస్తీ, పంట, ప్రాణ నష్టం జరుగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పంచ నష్టం, ఆస్తి నష్టం, ప్రాణ నష్టాన్ని అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును చరవాణి ద్వారా ఆదేశించారు. మెదక్ జిల్లాలో భారీగా వర్షాలు, వరదలు ముంచేత్తుతున్న కారణంగా వాగులు, చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిజాస్టర్



మేనేజ్మెంట్లో భాగంగా వరద నష్టాలను అంచనాలు వేస్తూ శాశ్వత ప్రతిపదికన హై లెవెల్ బ్రిడ్జీలు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసినప్పుడు ఫోటో క్యాప్చర్, వీడియో క్యాప్చర్ ద్వారా జిల్లాలో జరిగిన సమగ్ర వివరాలను భద్రపర్చాలని సూచించారు. వర్షపాత నమోదు వివరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు పలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాల యూరియా కొరత విషయం లో బఫర్ స్టాక్ డిస్నే చేస్తూ ఉన్నామని, రైతులు రాబోవు పంటలకు కూడా ఇప్పటి నుండే యూరియా కొనుగోలు చేయడం వద్ద కొరత ఏర్పడుతుందని నానో యూరియాపై రైతులకు అవగాహన పెంపొందించాలన్నారు. భారీ వర్షాలు వరదల సహాయక చర్యల్లో జిల్లా యంత్రాంగం పనితీరు అభినం దనీయమని ముఖ్యమంత్రి అన్నారు. అనంతరం వరద ప్రవాహానికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ను సీఎం సందర్శించారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మెదక్ ఎంపి రఘునందన్రావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.









# మోగనున్న ఎన్నికల నగారా

- ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల
- మాసాయిపేటలో 11,876 మంది ఓటర్లు
- పురుషులు 5701, మహిళలు 6175 మంది ఓటర్లు
- మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఓటర్ల జాబితా విడుదల చేసిన పంచాయతీ కార్యదర్శులు
- మాసాయిపేట ఎంపీడీవో విఘ్నేశ్వర్

**మాసాయిపేట ఆగస్టు 28 (సిరి న్యూస్) :** తెలంగాణ ఎన్నికల సంఘం (ఈసీ) ఆదేశాల మేరకు మాసాయిపేట మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు ఎంపీడీవో విఘ్నేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారులు, కలెక్టర్ ఆదేశాల మేరకు మాసాయిపేట మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో వార్డుల వారిగా హోటల్ జాబితా విడుదల చేసినట్లు తెలిపారు. నూతనంగా మాసాయిపేట మండలం ఏర్పాటు కావడంతో 5 ఎంపీటీసీ స్థానాలు ఉండనున్నాయి. గతంలో వెల్దుర్తి, చేగుంట ఉమ్మడి మండలాల నుంచి కొన్ని గ్రామాలను వేరు చేస్తూ 13 గ్రామపంచాయతీలతో నూతన మాసాయిపేట మండలాన్ని గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అప్పటి నుండి రెవెన్యూ శాఖలోని తహశీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేసి మండలంలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించారు. మండలంలో పోతాన్ పల్లి 1, మాసాయిపేట 1, 2, అచ్చంపేట 1, కొప్పులపల్లి 1 మొత్తం 5 ఎంపీటీసీ స్థానాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో విఘ్నేశ్వర్ తెలిపారు. గురువారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశారు. ఈ జాబితా ప్రకారం అచ్చంపేట (పురుషులు 369 మహిళలు 377), బొమ్మారం (పురుషులు 255, మహిళలు 266), చెట్ల తిమ్మాయిపల్లి (పురుషులు 363 మహిళలు 398), హకీంపేట (పురుషులు 223 మహిళలు 197), కొప్పులపల్లి (పురుషులు 635 మహిళలు 674), మాసాయిపేట (పురుషులు 1,860 మహిళలు 2,075), నడిమి తండా (పురుషులు 387 మహిళలు 407), నాగ్సాన్ పల్లి (పురుషులు 204 మహిళలు 204), పోతాన్ పల్లి (పురుషులు 626, మహిళలు 687), పోతాన్ శెట్టిపల్లి (పురుషులు 134 మహిళలు 147), రామంతాపూర్ (పురుషులు 301 మహిళలు 361), రామంతపూర్ తాండ (పురుషులు 194 మహిళలు 215), స్టేషన్ మాసాయిపేట (పురుషులు 150 మహిళలు 167) మొత్తం మండల వ్యాప్తంగా పురుషులు 5,701 మహిళలు 6,175 ఓటర్లు, మొత్తం 11,876 మంది ఓటర్లు ఉన్నారని ఎంపీడీవో విఘ్నేశ్వర్ తెలిపారు. ఎన్నికల సంఘం గుర్తింపు ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఆగస్టు 30,2025 న ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలలో వార్డుల వారిగా విడుదల చేసిన ఓటర్ల జాబితాలో ఏమైనా తప్పు, ఒప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మండల అభివృద్ధి అధికారి విఘ్నేశ్వర్ పేర్కొన్నారు.

# కుమ్మేసిన వానలు

- మండలంలో ఉధృతంగా ఉప్పొంగిన వరదలు
- భారీ వర్షాలు కురవడంతో దారి మూసివేత
- మాసాయిపేట తహశీల్దార్ జ్ఞానజ్యోతి




**మాసాయిపేట ఆగస్టు 28 (సిరి న్యూస్):** మాసాయిపేట మండలంలో గురువారం ఉదయం నుండి కురిసిన భారీ వర్షాలకు హల్దీ ద్యాం కు వెళ్లే నీటి ప్రవాహం ఉదృతంగా ఉండడంతో మాసాయిపేట నుండి హకీంపేట, అచ్చంపేట, ధర్పల్లి, ఉప్పులింగాపూర్ గ్రామాలకు వెళ్లే రహదారిని మూసివేసినట్లు తహశీల్దార్ జ్ఞానజ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువైపుగా వెళ్లే గ్రామాల ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తమ స్వస్థలాలకు వెళ్లాలని సూచించారు. రెవెన్యూ సిబ్బంది, స్థానికులతో కలిసి కాలువకు ఇరువైపులా గ్రామపంచాయతీలకు చెందిన చెత్త ట్రాక్టర్లు అడ్డుగా ఉంచి, ముల్లకంపలు వేసి రోడ్డు మార్గం మూసి వేయించారు. ఈ సందర్భంగా ఆమె వెంట ఆర్ ఐ ధన్ సింగ్, మాసాయిపేట మాజీ ఉపసర్పంచి ఉదండపురం నాగరాజు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన తహశీల్దార్

**మాసాపేట ఆగస్టు 28 ( సిరి న్యూస్) :** గత మూడు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు నీటిమయంతో నిండిపోయిన మాసాయిపేట మండల కేంద్రంలోని వరద ప్రభావిత ప్రాంతాలను తహశీల్దార్ జ్ఞానజ్యోతి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆమె పర్యటిస్తూ భారీ వర్షాలు కురవడంతో రాజిరెడ్డి కాలనీలో ఇండ్లలోకి నీరు భారీగా చేరింది. దీంతో నీటిని తొలగించే ప్రయత్నాలు చేస్తూ రెవెన్యూ, గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె వెంట గిర్దావర్ ధన్ సింగ్, మాసాయిపేట మాజీ ఉపసర్పంచి ఉదండపురం నాగరాజు, స్థానికులు సంతోష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





మాసాయిపేట రాజిరెడ్డి కాలనీలో భారీ వర్షాలతో ఇళ్ళలోకి చేరిన నీటిని పరిశీలిస్తున్న తహశీల్దార్

## ఘనంగా వినాయక చవితి




పూజలో పాల్గొన్న మన్నె సంతోష్ ,నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు

**చిలిపిచెడ్, ఆగస్టు 28 (సిరి న్యూస్) :** చిలిపిచెడ్ మండలం చండూరు గ్రామంలో హనుమాన్ కాలనీలో వినాయక చవితి సందర్భంగా గణేష్ టెంపుల్ లో 47 సంవత్సరాల నుంచి గణేషుని కొలువుదీరుస్తున్నారు మండపం సీనియర్ సభ్యులు మన్నె సంతోష్,నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంజీరా నదిలో మహిళ గల్లంతు

- చిన్న ఘనాపూర్ సంగయ్యపేట గ్రామాలలో తూములకు తూట్లు





**కొల్చారం ఆగస్టు 25 (సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన టేక్మాల్ ప్రమీల 75. సాయంకాలం 26నుండి బుధవారం నాడు ఇంటి నుండి బయటకు వెళ్లిపోవడంతో గురువారం నాడు స్థానిక పోలీసులకు సమాచారం అందించగా తుక్కాపూర్ బుజ్జి సమీపంలో మా అమ్మ వేసుకున్న చెప్పులు నడుము బెల్ట్ లభించడం కాలా కృత్యాల కోసం వెళ్లి మంజీరా నదిలో పడవచ్చిన అనుమానం రావడంతో కొల్చారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు కుమారుడు నరేందర్ ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని అన్ని గ్రామాల చెరువులు నిండుకుండలా మారి అలుగు పారాయి కొన్ని గ్రామాలకు భారీ వర్షం వల్ల పాడిపంటలు మునిగిపోయాయి ఇల్లు కూడా కూలిపోయాయి దీంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు అధికారులు అందుబాటులో ఉన్న మేరకు ప్రజలకు కావలసిన అవసరాలను తీరుస్తున్నారు సంగయ్యపేట తూముకు శిథిలావస్థకు రావడంతో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ చారి ఘటన స్థలానికి చేరుకొని మరమ్మతులు వెంటనే చేపడుతామని హామీని ఇచ్చారు ఇటీవల కురిసిన భారీ వర్షం గతంలో ఎప్పుడూ ఇంతగా కొరియలేదని ఆయా గ్రామాలకు చెందిన పెద్దమనుషులు చర్చించుకుంటున్నారు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో అందరూ కుటుంబ సభ్యులతో సహా ఇంటికే పరిమితమయ్యారు.

# వర్షానికి శిథిలావస్థకు చేరిన ఇండ్లను ఖాళీ చేయాలి



**ఆందోల్ ఆగస్ట్ 28 (సిరి న్యూస్) :** ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న 12వ వార్డులో గత మూడురోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలిస్తున్న మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజ్ నాని. శిథిలవస్థలో ఉన్న ఇల్లు వెంటనే ఖాళీ చేయాలని ఆయన అన్నారు. ఇల్లు కుల్పోయిన వార్డ్ ప్రజలకు ప్రభుత్వం పట్ల ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేటట్లు మంత్రి దామోదర రాజనర్సింహ తో మాట్లాడి ఇల్లు మంజురు అయ్యేటట్లు చేస్తానని ఆయన అన్నారు. వార్డులో తిరుగుతూ వర్షాల వల్ల విషజ్వరాలు సోకే అవకాశం ఉంటుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలి అని వార్డులో పెరిగిన పిచ్చి మొక్కలకు మున్సిపల్ అధికారులకు తెలియజేసి మొక్కలను తొలగించే విధంగా చేస్తానని అన్నారు. దోమల వల్ల డెంగ్యూ ,మలేరియా, వ్యాధులు రాకుండా దోమల మందు పిచికారి చేయిస్తానని మాజీ కౌన్సిలర్ నాని అన్నారు. శ్రీను, కుమార్, సతీష్, గోపాల్, రాఖీ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేషుడికి విశేష పూజలు



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 28 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మాజీ నగర్ నగర్ మెయిన్ రోడ్డులో నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద బుధవారం గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పార్వతి తనయుడు గణపయ్యను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ సభ్యులు, నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, నాయి బ్రాహ్మణ మహిళా సంఘం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు మండలంలో జలప్రళయం



- వేలాది ఎకరాల పంటనష్టం
- పలు గ్రామాలను పరిశీలించిన, అధికారులు, సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి


**చేగుంట ఆగస్టు 28 (సిరి న్యూస్) :** సోమవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ వర్షాల కారణంగా మండలంలో పలు గ్రామాలలో జల ప్రళయం సంభవించింది. మండలం లో పలు గ్రామాలలో వాగులు, వంకలు పొంగి పొర్లడంతో, రాకపోకలు పూర్తిగా స్తంభించాయి.దీంతో మండలం లో దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి,, తాసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో చిన్నారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జై భరత్ రెడ్డి, సర్వేయర్, రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాలో వర్షానికి దెబ్బతిన్న ఇండ్ల ను పరిశీలించారు , పలు గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు వరద ధాటికి మండలంలోని ఇబ్రహీంపూర్ లో రోడ్డు కొట్టుకుపోయి దెబ్బతిన్నాయి, చందయపేట్, పొలంపల్లి, పరీవాహక ప్రాంతంలోని వేలాది ఎకరాల వ్యవసాయ భూములు నీట మునిగాయి. వరి, ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పంట నష్టంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులకు ఆర్థిక సహాయం అందించాలని ప్రజలు మరియు రైతులు కోరుతున్నారు.ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు వద్ద నవీన్ కుమార్,విజయపాల్ రెడ్డి,, కొండి శ్రీనివాస్,స్టాలిన్ నర్సిములు, కాషాబోయిన భాస్కర్,సంద్రు శ్రీకాంత్, అయిత పరంజ్యోతి, సాయికుమార్ గౌడ్,ఆగమయ్య, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో తమ పేర్లు సరిచూసుకోవాలి



**ఆందోల్ ఆగస్టు 28 (సిరి న్యూస్) :** అందోల్ మండల్ రోళ్ళాపహాడు గ్రామంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన వార్డ్ ల వారిగా ఓటర్ జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉంచడం జరిగింది కావున గ్రామ ఓటర్లు తమ పేర్లు సరి చూసుకోవాలని పంచాయితీ కార్యదర్శి నారాయణ అన్నారు. తమ పేర్లు ఓటర్ లిస్ట్ లో ఎవరివి అయితే తప్పులు ఉన్నాయో వాళ్లు ఆగస్టు 30వ తారీకు లోపల అభ్యంతరాలు సవరణలు ఉంటే పంచాయతీ కార్యదర్శికి తమ పేర్లు ఇవ్వాలని అయినా అన్నారు.

## కేతకిలో నిండుకుండలా అమృతగుండం



**ఝరాసంగం ఆగస్టు 28 (సిరి న్యూస్) :** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండల కేంద్రంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయం ఆవరణలోని అమృతగుండం నిండుకుండలా నిర్మానుష్యంగా భక్తులకు ఎంతగానో ఆకట్టుకుంది.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నార్సింగి, ఆగస్టు 28 (సిరి న్యూస్) :** వాతావరణ శాఖ, కలెక్టర్ రాహుల్ రాజ్ రానున్న 24 గంటలు అతి భారీగా వర్షాలు కురుస్తాయని హెచ్చరించిన నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. చెరువులు, కుంటలు పొంగి పొర్లు తుండడం తో జాగ్రత్తగా ఉండాలని, సందర్భన కు వెళ్ళడం ప్రమాదకరమన్నారు. అత్యవసరమయితే తప్ప బయటకు వెళ్లకూడదని, ఇండ్లలో ఉండడం శ్రేయస్కరమని అన్నారు. గుడిసెలు, పెంకుటిల్లు, పురాతన ఇండ్లలో ఉండే వారు జాగ్రత్తగా ఉండాలని, శిధిల మైన ఇండ్లలో ఉంటే ప్రమాదాలు సంభవించ వచ్చని హెచ్చరించారు. శిధిలమైన ఇండ్లలో ఉండే వారిని రెవెన్యూ, పంచాయితీ అధికారులు సురక్షితమైన ప్రదేశాలకు తరలించాలని కోరారు. నీట మునిగిన పంటలకు, కూలిన ఇళ్ల పై ప్రజలు, రైతులు ఆందోళన చెందవద్దని, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కు నివేదిక అందించి నష్ట పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని వేళలా



బీఆర్ఎస్ పార్టీ, పార్టీ నాయకులు ప్రజల కోసం పాటు పడుతూ, ప్రజల పక్షంగా నిలుస్తుందని, ప్రజలు అధైర్య పడవద్దని భరోసా నిచ్చారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఈ ఆపద సమయంలో ప్రజలతో మమేకమై, ప్రజలకు తగిన సహాయం చేస్తూ చేదోడు వాదోడుగా ఉండాలని పిలుపు నిచ్చారు.



కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో విగ్నేశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న ఆలయ కార్య నిర్వహణ అధికారి శివ రుద్రప్ప

# ప్రజల బాధలు ప్రభుత్వానికి పట్టవా



- పునరావాసం కల్పించారు సౌకర్యాలు మరిచారు
- మాజీ మంత్రి హరీష్ రావు

**చేగుంట ఆగష్టు 28 (సిరి న్యూస్)** :ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు.గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మెదక్ జిల్లాలో వాగులు వంకలు పొంగిపొరుగుతున్న నేపథ్యంలో మాజీ మంత్రి హరీష్ రావు మెదక్ పర్యటన నుంచి సిద్దిపేట వెళ్తూ మార్గ మధ్యలో, రైతులు ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు, అనంతరం చెరువులను పరిశీలించి ప్రజలు, రైతులు,అప్రమత్తంగా ఉండాలని అన్నారు, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుల పాల్గొన్నారు.



# రెడ్ అలెర్ట్ జారీ

- ప్రజలకు తహసీల్దార్ పలు సూచనలు



**నార్సింగి, ఆగష్టు 28 (సిరి న్యూస్)** : జిల్లా లో అత్యధిక వర్షపాతం ఉన్నందువల్ల రెడ్ అలెర్ట్ జారీ చేయడం జరిగిందని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ గ్రేస్ బాయి అన్నారు. మండలంలో గత రెండు రోజులలో 114.5 మీ.మీ, 142.5 మీ.మీ ల వర్షపాతం నమోదు అయ్యిందని అన్నారు. రానున్న 24 గం భారీ వర్షాలు ఉన్నాయన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వాగులు, చెరువులు పొంగుతుండడం తో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని, అత్యవసరము అయితే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించారు. చేపల వేటకు గాని, సందర్శన కు గానీ చెరువులు, కుంటల వైపు వెళ్లకూడదని హెచ్చరించారు. రహదారుల పై వరద నీరు ప్రవహిస్తుండడం తో ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని అన్నారు. పురాతనమైన, పెంకుటిల్లలో నివాసం ఉంటున్న వారు జాగ్రత్తగా ఉండాలని, ఇల్లు కూలే ప్రమాదం ఉన్న వారు వెంటనే పంచాయతీ కార్యదర్శి, తహశీల్దార్ కు తెలపాలని, సురక్షిత నివాసాలకు తరలి స్తామని అన్నారు. కురిసిన వర్షాలకు మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రం వరకు మొత్తం మీద 17 ఇళ్లు, పట్టణ కేంద్రంలో 7, శంఖాపూర్ లో 3, నర్సంపల్లీ లో 5, శేరిపల్లి లో 2 ఇళ్లు పాక్షికంగా కూలినట్లు తెలిపారు. ఇల్లు కూలిన వారు పంచాయితీ, రెవెన్యూ సిబ్బందికి తెలపాలని తహశీల్దార్ గ్రేస్ బాయి విజ్ఞప్తి చేశారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్

**చేగుంట, ఆగష్టు 28 (సిరి న్యూస్)** : రాష్ట్రంలో రానున్న మూడు రోజులు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అన్నారు. మండలం ఉన్న పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వినాయక మండపాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, ముఖ్యంగా కరెంట్ విషయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆర్గనైజర్లు, కార్యవర్గసభ్యులకు సూచించారు. అదేవిధంగా ప్రతి గ్రామ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని, కాంగ్రెస్ నాయకులకు సూచించారు . నాయకులు, కార్యకర్తలు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. పురాతన ఇళ్లలో నివాసం ఉన్నవారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలని సూచించారు.




వర్షాలతో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే డయల్ 100 నెంబర్లకు కాల్ చేయాలని సూచించారు.

# అక్రమ గ్యాస్ రవాణా



**చేగుంట ఆగస్టు 28 (సిరి న్యూస్)** :చేగుంట మండలం వల్లూరు గ్రామ శివారులో జాతీయ రహదారి 44 పక్కన ఉన్న రాజస్థాన్ జబల్పూర్ దాబా వెనకాల ఎల్పిజి గ్యాస్ ని అక్రమంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ లలోకి నింపుతున్నారు, ఈ ఎల్పిజి గ్యాస్ యొక్క వాహనాలు చర్లపల్లి ప్లాంట్ నుండి మధ్యప్రదేశ్ రాష్ట్రానికి వెళ్తాయి,గ్యాస్ లోడింగ్ తో వచ్చిన ఒక్కొక్క లారీ నుండి 15 సిలిండర్లను తీస్తున్నారు,, అలా ఒక రోజుకు 15 నుండి 20 వాహనాల, ఇక్కడ ఇలా బ్లాక్ లో అమ్ముతున్నారు, అతి తక్కువ ధరలు తీసుకుని పెద్దపెద్ద హోటల్ లకు సప్లై చేస్తారు, ఇలా నెలలో లక్షల ఆదాయం రావడంతో అధికారులకు తెలిసిన ఎంతో కొంత, వారికి అప్ప చెప్పడంతో అధికారులు ఇటువైపు చూసిన దాఖలు కనిపించడం లేదు, రోజీ గ్యాస్ లారీ నుండి 15 గ్యాస్ సిలిండర్లు తీస్తారు,తీసే సమయంలో చిన్న పొరపాటు జరిగిన,ఇక్కడ అగ్ని ప్రమాదం జరిగే ప్రమాదం ఉంది ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, ధాబా యజమాన్యం పైన, తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నారు...

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**చేగుంట ఆగస్ట్ 28 (సిరి న్యూస్)** : చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన,తలారి నర్సయ్య మరణించిన విషయం తెలుసుకున్న చేగుంట యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు,ఈ కార్యక్రమంలో పబ్బ నగేష్ గుప్తా,ముజామిల్,తలారి భిక్షపతి,తలారి శంకర్,చిట్టబోయిన శివరాములు,తలారి శంకర్,చిట్టబోయిన సాయికుమార్, తలారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి కూలిన ఇండ్లు

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన పంచాయతీ సెక్రెటరీ కృష్ణ



**చేగుంట, ఆగస్టు 28 (సిరి న్యూస్)** : ఎడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చేగుంట మండల పరిధిలోని చందాయి పెట్ గ్రామానికి చెందిన పెగూడ ముత్యాలు ఇల్లు భారీ వర్షానికి నేలమట్టమయింది. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ కృష్ణ మాట్లాడుతూ ఇండ్లు కూలిపోయిన బాధితులకు పునరావాసం కల్పించేలా కృషి చేస్తున్నామని, ప్రభుత్వం తరపున కూడా ఇల్లు మంజూరు అయ్యేలా ప్రయత్నిస్తామని తెలిపారు.జిల్లాలో భారీ వర్షాలు ఉన్నందున పురాతన ఇండ్లలో ఉన్నటువంటి ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అయన తెలిపారు.

# గ్రామ గ్రామాన గణనాథుడు

- భక్తిశ్రద్ధలతో వినాయక చవితి
- అందంగా ముస్తాబు చేసిన మండపాలు
- గ్రామాల్లో నెలకొన్న నవరాత్రుల సందడి



కౌడిపల్లి కొత్త కాలనీలో కొలువుదీరిన గణనాథుడు

**కౌడిపల్లి ఆగస్టు 28 (సిరి న్యూస్) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలు మండల వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు బుధవారం నవరాత్రి ఉత్సవాలను సందర్భంగా గ్రామాలలో ఉదయం నుండి సందడి నెలకొంది యువకులు మండపాల ఏర్పాటలో నిమగ్నమయ్యారు. అన్ని మండపాలను విద్యుత్ దీపాలు, పువ్వులు, రంగుల కాగితాలు తో అందంగా ముస్తాబు చేశారు. సాయంత్రం గణనాథుని విగ్రహాలను మండపాలలో భజనలు చేస్తూ గణేష్ మహారాజ్ కి జై అంటూ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లి మండపాలలో ప్రతిష్ఠించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాలను అందజేశారు. దీంతో గ్రామాలలో నవరాత్రుల సందడి ఘనంగా ప్రారంభమైంది.



మండల కేంద్రమైన కుల్చారంలో గణనాధునికి ప్రత్యేక పూజలు

**కొల్చారం ఆగస్టు 26 (సిరి న్యూస్) :** వినాయక చవితి పండగను పురస్కరించుకొని విగ్నేశుని నవరాత్రులు అన్ని గ్రామాలలో అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నారు గురువారం నాడు వినాయక చవితి పండగను పురస్కరించుకుని ప్రతి ఇంటిలో వినాయక ప్రతిమను ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని తమ కుటుంబ సభ్యులు కూడా అత్యంత వైభవంగా ప్రార్థనలు నిర్వహించారు మండల కేంద్రమైన కొల్చారం లోని బజరంగ్ బలి గణేష్ మండపం వద్ద వనమాల ఈశ్వరి అనిల్ కుమార్ దంపతులు వినూత్నశ్రీ చరణ్ మ్యాదరి కవిత సత్యనారాయణ దంపతులు వైష్ణవి అక్షిత గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను గ్రామ పురోహితులు సమక్షంలో పూజలు నిర్వహించారు.



నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తన స్వగ్రామం గోమారంలో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కూలిన ఇండ్లను పరిశీలించిన నాయకులు



కూలిన ఇళ్లను పరిశీలిస్తున్న నాయకులు

**మనోహరాబాద్, ఆగస్టు 28 (సిరి న్యూస్) :** గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో రెండు పెంకుటిన్ల గోడలు పూర్తిగా కూలిపోయాయి. గురువారం తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, గ్రామ పంచయతీ కార్యదర్శి ప్రియాంక, మైనార్టీ నాయకుడు ఇర్ఫాన్, నరసింహ తదితరులు పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా బాధితులకు నష్టపరిహారం అందించాలని నాయకులు అధికారులు కోరారు. కూలిన గోడల మట్టి , రాళ్లు రోడ్డుపై పడడంతో తక్షణమే వాటిని తొలగించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. అలాగే శిథిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలించి ఆయన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# రత్నాపూర్ అంగన్వాడి టీచర్, ఆయా విధుల నుండి తొలగింపు!!

- నర్సాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో హేమా భార్గవి



రత్నాపూర్ గ్రామస్తులతో మాట్లాడుతున్న నర్సాపూర్ ఐసిడిఎస్ .సిడిపిఓ హేమ భార్గవి

**శివంపేట్ ఆగస్టు 28 (సిరి న్యూస్) :** అంగన్వాడి విధుల పట్ల నిర్లక్ష్యం వహించి, పిల్లల అస్వస్థ కారణమైన అంగన్వాడీ టీచర్ నవీన, ఆయా రాజమ్మను జిల్లా కలెక్టర్ విధులను తొలగించి నట్లు నర్సాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ హేమ భార్గవి మేడం తెలిపారు. గురువారం శివ్వంపేట మండలం రత్నాపూర్ లో గ్రామస్తులతో సిడిపిఓ హేమబర్గవి మేడం శివ్వంపేట సెక్టార్ సూపర్వైజర్ సంతోష సమావేశం నిర్వహించారు. రత్నాపూర్ అంగన్వాడి కేంద్రంలో తాగునీటిలో సుందెలుక పడడంతో ఆ నీళ్లు తాగిన ఎనిమిది మంది చిన్నారులు అస్వస్థత గురికాగా జిల్లా కలెక్టర్, డి ఎం హెచ్ ఓ , మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్జెడి, జిల్లా డి డబ్ల్యూ ఓ , అధికార యంత్రాంగం తక్షణం అప్రమతమై పిల్లలకు మూడు రోజులపాటు మెరుగైన వైద్యం అందించి వారిని సంపూర్ణ ఆరోగ్యం గా ఉండేలా కృషి చేశారు. ఈ విషయమై అధికారుల ఆదేశాల మేరకు రత్నాపూర్ లో పిల్లల తల్లి దండ్రులతో పాటు గ్రామస్తులతో సమావేశం నిర్వహించగా అంగన్వాడి టీచర నవీన ఆయాల రాజమ్మపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టీచర్, ఆయాను విధుల నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు. రత్నాపూర్ అంగన్వాడి కేంద్రం బాధ్యతలను మరో అంగన్వాడి టీచర్ కు బాధ్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో అంగన్వాడీ టీచర్, ఆయాలను నియమించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# మిస్సింగ్ అయిన మహిళ

- చెరువులో శవమై



మృతురాలి ఫైల్

**మనోహరాబాద్, ఆగస్టు 28 (సిరి న్యూస్) :** మిస్సింగ్ అయిన మహిళ చెరువులో శవమై తేలింది. ఈ సంఘటన మండలంలోని రంగాయిపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జంగం రజిత 35 రెండు రోజుల క్రితం తప్పిపోయినట్లు రజిత కుటుంబ సభ్యుడు నర్సింలు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గురువారం గ్రామ శివారులో ఉన్న చెరువులో మహిళా మృతదేహం తేలడంతో కుటుంబ సభ్యులు గుర్తించారు. మృతురాలు రజిత భర్త నగేష్ కొన్నాళ్ల క్రితం గుండెపోటుతో మరణించాడు. ముగ్గురు కూతుర్లు ఉన్నందున తీవ్ర మనస్థాపానికి గురై చెరువులో పడి ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు.

# మండలంలో భారీ వర్షం

- పొంగుతున్న వాగులు నీట మునుగుతున్న పంటలు
- అప్రమత్తమైన అధికార యంత్రాంగం





**వెల్దుర్తి ఆగస్టు 28 (సిరి న్యూస్) :** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వెల్దుర్తి మండలంలోని వాగులు, వంకలు, చెరువులు, పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షాల కారణం గా పంటలు నీటిలో మునిగిపోతున్నాయి. దీంతో రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు. ఇందులో భాగంగానే వెల్దుర్తి మండల కేంద్రం నుంచి మెదక్ వెళ్లే మార్గమధ్యలో గల ఉప్పు లింగాపూర్ వద్దగల హల్దీ వాగు పై బిడ్జి పైనుండి ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు పొంగి పొర్లుతుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వరద నీరు ఉధృతి వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు ముందస్తుగా రాకపోకలు నిలిపి వేస్తున్నట్టు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా కుకునూర్, ధర్మారం, గ్రామాల మధ్య గల చిన్నవాగు పై నుండి కూడా వాగు ప్రవాహం ఎక్కువ ఉండడంతో రెండు గ్రామాల మధ్య అధికారులు రాకపోకలను బంధు వేయడం జరిగిందని రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్ తెలిపారు. వెల్దుర్తి మండల కేంద్రంలో గల దేవతల చెరువు అలుగు పొంగి పోర్ల డంతో పర్యాటకుల సందడి ఎక్కువైందని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఏర్పడకుండా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని వెల్దుర్తి ఎస్సై రాజు తెలిపారు. అధికారులు అప్రమత్తమై ఎప్పటికప్పుడు మండల కేంద్రంలోని వాగులు చెరువులను పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. అవసరమైతే తప్ప బయటకు రావద్దని రైతులు ఎలక్ట్రికల్ స్తంభాలు , విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల,వద్దకు కూడా వెళ్లొద్దని అధికారులు సూచించారు.

# పొంగిపొర్లుతున్న కుంటలు, చెరువులు



- జలమమైన పంటపొలాలు
- క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించిన అధికారులు
- అవసరమైతే తప్ప బయటకు రావద్దన్న ఎస్సై రంజీత్ రెడ్డి
- నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నచోట సెల్ఫీలు దిగొద్దు
- 8 సంవత్సరాల తర్వాత అలుగు పారుతున్న మహమ్మద్ నగర్ పెద్దచెరువు
- గంగామాతకు ప్రత్యేక పూజలు చేసిన గ్రామస్తులు

**కౌడిపల్లి ఆగస్టు 28 (సిరి న్యూస్) :** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి గ్రామాలన్నీ జలమయమయ్యాయి. దీంతో మండల వ్యాప్తంగా అన్ని కుంటలు ,చెరువులు ,వాగులు పారి పొంగిపడుతున్నాయి. ఎడతెరిపిలేని వర్షం రెండు రోజులుగా ప్రజలను కదలకుండా చేస్తుంది దీంతో వాగులు ,జలమయం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. మండల పరిధి వెల్మకన్న గ్రామ శివారు వద్ద ఉన్న వాగు గ్రామానికి వెళ్లి దారిలో ఉండడంతో ఎస్ఐ రంజిత్ రెడ్డి సిబ్బందితో చేరుకొని పరిస్థితిని పరిశీలించారు .జాగ్రత్తగా ఉండాలనీ గ్రామస్తులకు ప్రయాణికులకు సూచించారు. అలాగే మండల పరిధి ధర్మసాగర్ పటేల్ చెరువు అలుగు పారడంతో భారీ నీటి ప్రవాహం 765 డి జాతీయ ప్రధాన రహదారిపై రావడంతో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ కృష్ణ ,ఎస్సై రంజిత్ రెడ్డి చేరుకొని జెసిబి సాయంతో నీటిని మళ్ళించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు అత్యవసరమైతే తప్ప ఇల్ల నుండి బయటకు రావద్దని సూచించా రు. నీటిని చూడడానికి వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలన్నారు. దూరంగా ఉండి వీక్షించాలన్నారు. సెల్ఫీలో మోజుతో నీటిలో దిగకూడదని ఇతవు పలికారు. 8 సంవత్సరాల తర్వాత అలుగు పారిన మహమ్మద్ నగర్ పెద్ద చెరువు మండల పరిధిలోని మహమ్మద్ నగర్ పెద్ద చెరువు గత ఎనిమిది సంవత్సరాల తర్వాత అలుగు పారాటంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్తులు అందరూ కలిసి పెద్ద ఎత్తున ఊరేగింపుగా వచ్చి గంగామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి గంగా దేవికి తేప్పను వదిలారు . అనంతరం కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి ,మాజీ సర్పంచ్ దివ్యమహిపాల్ రెడ్డి ,గ్రామస్తులు వెంకట్ రెడ్డి , మురళి రెడ్డి, గ్రామ పెద్దలు యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలకు కూలిన ఇల్లు



**చిలిపిచెడ్, ఆగస్టు 28 (సిరి న్యూస్) :** గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు చిలిపిచెడ్ మండలం చండూరు గ్రామానికి చెందిన దూదేకుల యూసుబ్ ఇల్లు కూలిపోయింది. పగటి సమయం కావడంతో ఇంట్లో నివాసం ఉండే యూసుబ్ కుటుంబ సభ్యులు ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్త పడ్డారు అదే రాత్రి సమయంలో ఇల్లు పడిపోతే ప్రాణపాయం ఉండేదని మరో రెండు రోజులు వర్షాలు ఉన్నందున వెంటనే పునరావాసం కల్పించాలని అధికారులు యూసుబ్ కుంటుబాని ఆదుకోవాలని కోరుకుంటుంటారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు రెగ్యులర్ డ్యూటీలు కల్పించాలి



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 28 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా శివంపేట్ సిబిఎల్ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికులకు రెగ్యులర్ డ్యూటీలు కల్పించాలని తల పెట్టిన ఒక్కరోజు సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు కార్మికుల అండగా సిఐటియు ఎర్రజెండా ఉంటుందని అన్నారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించి కాంట్రాక్ట్ కార్మికులకు రెగ్యులర్ డ్యూటీలు కల్పించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ ,సిఐటియు ఉపాధ్యక్షులు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాగారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు, పర్మనెంట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కాంట్రాక్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేష్ యూనియన్ ఆఫీస్ బేరర్స్, పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనడం జరిగింది. తధానంతరం యాజమాన్యంతో చర్చలు జరపడంతో యాజమాన్యం సానుకూలంగా స్పందించింది.

# గణేశుడికి పూజలు



**సదాశివపేట. ఆగస్టు 28 (సిరి న్యూస్) :** సదాశివపేటలోని 9వ వార్డులో సీతారామాంజనేయ ఆలయ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ నల్ల శివలక్ష్మి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలలో భాగంగా మొదటి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్ల సత్యనారాయణ శివ లక్ష్మీ గౌడ్ మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో సశశ్యామలంగా ఉండాలని ఆ భగవంతుని మనసారా కోరుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పిఎస్ఎం ఎల్ కాలనీవాసులు, భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 28 (సిరి న్యూస్) :** జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారులకు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల విద్యలో కొనసాగుతున్న వివిధ రకాల కార్యక్రమాలపై విషయాలవారీగా సమీక్ష నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రెగ్యులర్ గా పాఠశాలలను సందర్శించి అక్కడ కొనసాగుతున్న కార్యక్రమాలను స్కూల్ ఎడ్యుకేషన్ మొబైల్ యాప్ నందు విధిగా అప్లోడ్ చేయవలసిందిగా సూచించినైనది. ముఖ గుర్తింపు హాజరులో భాగంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలు ప్రత్యేకించి కరెంటు సదుపాయం, మరుగుదొడ్లు, తాగునీరు తదితర విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పాఠశాలలలో విద్యార్థుల వాస్తవిక నమోదు మరియు యు డైస్ డాటా మధ్య వ్యత్యాసము ఉండకూడదు అని సూచించడం జరిగింది. విద్యార్థుల ఆధార్ నమోదు మరియు ఆన్లైన్ దాటా ఎంట్రీ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో కొనసాగుతున్న ఎఫ్ఎల్ఎన్ ,ఎల్ఐపి లో నిర్దేశించిన కార్యక్రమాలను సమయసారిని ప్రకారం పూర్తిచేయాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కృత్రిమ మేధా ఆధారిత విద్యాబోధనను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పిల్లలకు అట్టి విషయాలలో సందేహాలను నివృత్తి చేస్తూ అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుకునేలా చూడాలన్నారు. 59 పూర్వ ప్రాథమిక పాఠశాలల మంజూరును దృష్టిలో ఉంచుకొని అన్ని పాఠశాలలలో ఆ విద్యార్థులకు అవసరమైన వాతావరణాన్ని కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం అయినది. మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలలలో అందరు విద్యార్థులకు గుడ్డు పంపిణీ చేసేలా ప్రధాన ఉపాధ్యాయులు చూసుకోవాలని ఆదేశించారు. ఇన్స్పైర్ మానక్ నామినేషన్ కు సంబంధించి జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంటనే వారి విద్యార్థులచే నామినేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. స్వచ్ఛ ఎవం హరిత విద్యాలయ పురస్కార్ 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు సెప్టెంబర్ 15లోగా స్వచ్ఛ హరిత విద్యాలయ పురస్కారానికి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి. మన జిల్లా నుండి ఎక్కువ పాఠశాలలు రాష్ట్రస్థాయి పురస్కారాలు పొందేలా ప్రధాన ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలలను నమోదు చేసుకోవాలి. జిల్లాలోని అన్ని పాఠశాలలలో పోషకుల సమావేశాలు పి టి ఎం ఎస్ ప్రతినెలా క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ఎక్కువమంది తల్లిదండ్రులను ఇట్టి సమావేశాలలో భాగస్వాములు చేసేలా తగిన ప్రణాళిక చేసుకోవాలి. పోషకుల సమావేశంలో పాఠశాల పరిస్థితులు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, వారి ప్రగతి ప్రదర్శన జరగాలి. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ చంద్రశేఖర్, జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు బాలయ్య, వెంకటేశం, తాజుద్దీన్, సుప్రియ, అన్ని మండలాల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఛాంపియన్‌షిప్ కబడ్డీ ఆంపైర్ గా తరుణ్ రాజ్ ఎప్పిక



**ఆందోల్ ఆగస్టు 29 (సిరిన్యూస్) :** ఆగస్ట్ 30 నుంచి సెప్టెంబర్ 4 తారీఖు వరకు హైదరాబాదులోని ఎల్బీ ఇండోర్ స్టేడియంలో జరిగే తెలంగాణ యువ కబడ్డీ ఛాంపియన్షిప్ కి సంగారెడ్డి జిల్లా ఆందోల్ గ్రామానికి చెందిన జాతీయ కబడ్డీ క్రీడాకారుడు మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు తరుణ్ రాజ్ అంపైర్ గా ఎంపికైనట్లు అందోల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 మందిని ఎంపిక చేయడం జరిగింది అందులో అందోల్ గ్రామానికి చెందిన తరుణ్ రాజ్ ఏప్పిక పట్ల స్పోర్ట్స్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు హర్షం వ్యక్త పారిచారు. ముందున్న ప్రో కబడ్డీ లీగ్ పోటీలకు ఆంపైర్గా ఉన్నతమైన స్థానం సాధించాలని కోరారు. ఈ అవకాశాన్ని కల్పించిన సంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ కి తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ కి తరుణ్ రాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

# హనుమాన్ మందిరంలో గణేశునికి పూజలు



**సదాశివపేట.ఆగస్టు 28. (సిరి న్యూస్):** లోపలి కోట హనుమాన్ మందిరంలో ఆలయ కమిటీ అధ్యక్షుని నాగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మందిరంలోని గణేషునకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరం అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ మందిరం పంతులు గణేష్ చవితి సందర్భంగా గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం భజన మండలి ఆధ్వర్యంలో భజన, భక్తి పాటలతో కార్యక్రమాలు నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో పంతులు చంద్రశేఖర్, శ్రీనివాస్ పంతులు, గాజుల అశోక్, శ్రీరాం శ్రీనివాస్, మునిపల్లి రామకృష్ణ,మునిపల్లి విశ్వనాథం, గున్నాల సత్యం, బిట్ల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాటి పోరాట ఫలితమే రాష్ట్రంలో ఉచిత విద్యుత్

- విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళులు
- సీపీఎం కార్యదర్శి ప్రవీణ్ కుమార్



**సదాశివపేట. ఆగస్టు 28 (సిరి న్యూస్) :** విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేపడతామని, రాష్ట్రంలో ఉచిత విద్యుత్ విద్యుత్ పోరాట అమరవీరుల ఫలితమేనని CPM సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అన్నారు. సదాశివపేట సిపిఎం ఆఫీసులో అమరవీరుల 25వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ పోరాట మృతవీరులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణల చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ విద్యుత్ రంగాన్ని ప్రపంచ బ్యాంకు షరతుల్లో భాగంగా విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తూ రైతాంగం పై, ప్రజలపై మోపుతున్న విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉత్తృతమైన ఉద్యమాలు జరిగాయన్నారు. పైవేటీకరణ ఆపివేయాలని, ప్రజలపై విద్యుత్ బారాలు వద్దే వద్దు అంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాల్లో ప్రజాగ్రహాన్ని చవిచూసిన ఉద్యమం విద్యుత్ పోరాటం అన్నారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 100 రోజుల పాటు ఈ విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమం 9 వామపక్ష,కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో జరిగిందన్నారు. ప్రతి గడపకు ఈ ఉద్యమం వెళ్లిందని విద్యుత్ ప్రైవేటీకరణ జరిగితే పేదలకు, రైతాంగానికి తీవ్రమైన నష్టమని గ్రహించిన ప్రజలందరూ పల్లె పల్లె నుండి ఈ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యారని ఈ సందర్భంగా నిర్వహించిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో వేలాదిమంది ప్రజలు పాలొన్నారని అన్నారు. పాలక ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పి ఆగస్టు 28 న బషీర్బాగ్ వద్ద ముగ్గురు అమరులను కాల్చి చంపిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున బంద్ కు పిలిపిస్తే ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని బంద్ ను జయప్రదం చేయడం జరిగిందన్నారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఆ ప్రభుత్వాన్ని నామరూపాలు లేకుండా ఓడించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నర్సింలు మల్లేష్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు ఎండి నజీర్ మునీర్ భాయ్ మై బలి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్‌ల పంపిణీ




**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 28 (సిరి న్యూస్) :** వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మొత్తం 150 మంది కార్మికులకు రెయిన్ కోట్ లను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కార్మికులకు రెయిన్ కోట్ లను పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. వాసవి మా ఇల్లు సంస్థ వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు వర్షంలో పనిచేస్తున్నారని వారి కోసమే పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వాసవి మా ఇల్లు సంస్థ కార్యదర్శి తోపాజి హరీష్, సభ్యులు మ్యాడంరాధా కిషన్, కొంపల్లి విద్యాసాగర్, జూలకంటి బుచ్చిలింగం, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కోన సంతోష్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జార్జి, నాయకులు మహేష్ కుమార్, కిరణ్ గౌడ్, శ్రీహరి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 28 (సిరి న్యూస్)**:జిల్లాలో కురిసిన వర్షాలపట్ల అన్ని శాఖలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. గురువారం సంగారెడ్డి పట్టణ పరిధిలోని రేణిగుంట ఎర్రగుంట, మాసాను కుంట చెరువులు వరదనీటితో పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కలెక్టర్ స్వయంగా పర్యటించారు. రేణిగుంట చెరువులో ఏర్పడిన గండిని పరిశీలించిన కలెక్టర్ తక్షణ మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. చెరువు కట్టలు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని, నీరు సవ్యంగా కిందికి పారేలా మార్గాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ-వాగులు, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని, రెవెన్యూ, పోలీస్, నీటి పారుదలశాఖ , మున్సిపల్ శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టంచేశారు.జిల్లాలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నంబర్ 08455 - 276155 ఏర్పాటు చేయబడిందని కలెక్టర్ తెలిపారు. కొనసాగుతున్న వర్షాల దృష్ట్యా, సంబంధిత అన్ని విభాగాలు, తక్షణ చర్యలు తీసుకోవాలని కార్యకలాపాలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువులు, వాగులు భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లే పరిస్థితి నెలకొంది, ప్రతి చెరువు కట్టవద్ద ఇంజనీర్లు, క్షేత్ర అధికారులు తనిఖీ చేయాలి.చెరువుల సమీప గ్రామాలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలి. చెరువుల కట్టలు,వాగులవద్ద ఇంజనీర్లు తనిఖీలు నిర్వహించి భద్రత చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటింటికీ తిరిగి ఇంటెన్సివ్ జ్వర సర్వేలు నిర్వహించి, సత్వర చికిత్సఅందించాలని , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని ముఖ్యమైన మందులు అందుబాటులో ఉండేలాచూసుకోవాలని అన్నారు. తండా లలో గర్భిణీలు నిశితంగా పర్యవేక్షణలో ఉండాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏ ఎం ఎంలు, ఆశా వర్కర్లు రోజువారీగా తండాలను సందర్శించి, గర్భిణీల ఆరోగ్య పరిస్థితుల నివేదికలను సమర్పించాలని తెలిపారు. తాండా లలో గర్భిణీలు ఎటువంటి ప్రమాద పరిస్థితిని ఎదుర్కోకుండా ముందస్తు వైద్య చర్యలు చేపట్టాలని ప్రతి కేసును నిశితంగా పర్యవేక్షించి, తల్లీబిడ్డల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను అన్నారు. మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీ ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ వదలడం, దోమల మందు పిచికారి నిర్వహించడం తప్పనిసరి అని ఆదేశించారు. అన్ని లోతట్టు ప్రాంతాలు , మురుగు కాలువలను వెంటనే శుభ్రం చేయాలని తెలిపారు . వాహ కాల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి పారిశుద్ధ్య చర్యలను బలోపేతం చేయాలన్నారు . పట్టణ ,గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన రహదారులు, జంక్షన్లలో గుంతలను వెంటనే పూడ్చే చర్యలు చేపట్టాలి. త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ

• జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో రోజువారీగా నీటి నమూనాలు సేకరించి ల్యాబ్ పరీక్షలు చేయాలి. ప్రతీ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలో నీటి నిల్వ ట్యాంకులను క్లోరినేట్ చేసి శుద్ధి చేయాలి. మురికి నీరు లేదా మట్టికణాలు కలిసిన త్రాగునీటిని శుద్ధి చేయడానికి అలమ్, క్లోరిన్ వాడకం తప్పనిసరనీ సూచించారు. ప్రధాన జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, గ్రామీణ రహదారులన్నీ క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ - అధికారులను ఆదేశించారు. వాహన రాకపోకలకు ఆటంకం కలుగకుండా, రహదారుల భద్రత, మరమ్మత్తుల తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడం, గుంతలు ఏర్పడటం, వాహన రాకపోకలకు ఆటంకం కలుగకుండా తక్షణ తనిఖీలు నిర్వహించి కలగడం సహజం. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని తెలిపారు. రోడ్లలో గుంతలు ఉన్న చోట తాత్కాలిక మరమ్మత్తులు 48 గంటల్లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, సంగారెడ్డి తహసీల్దార్ జయరామ్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పొంగిపొర్లుతున్న వాగులు

• ప్యాలవరం వాగును పరిశీలిస్తున్న ఆర్డీవో దేవుజ



**ఝరాసంగం ఆగస్టు 28 (సిరి న్యూస్)**: గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురవడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని బిడకన్నె,ఏడాకులపల్లి,పొట్టిపల్లి,జీర్లపల్లి,ప్యాలవరం గ్రామాల వాగులు ఉధృతంగా ప్రవహించిన నేపథ్యంలో గురువారం ప్యాలవరం వాగును ఇన్చార్జి ఆర్డిఓ దేవుజ పరిశీలించారు.ప్యాలవరం గ్రామస్తులు వివిధ పని నిమిత్తం బయటకు వెళ్లరాదన్నారు.చెరువులు,కుంటలు,వాగుల వద్దకు వెళ్ళరాదని గ్రామాలలో చాటింపు వేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. తహసిల్దార్ తిరుమల రావు, నయాబ్ తహసిల్దార్ కరుణాకర్ రావు,ఆర్.ఐ లు రామారావు,సాయికుమార్ పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, గ్రామస్తులు ఉన్నారు.

## నీటిలో మునిగిన పత్తి పంట

**హత్నూర, ఆగస్టు 28 (సిరి న్యూస్)**: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు రైతులపై గట్టి మోసం చేశాయి. ఈ వానలతో పత్తి పంటల్లో నీరు నిలిచిపోవడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. విత్తిన పంటను కోత దశకు తీసుకురావాలని కలలు కన్న రైతులకు ఇప్పుడు నష్టపరిహారం కోసం ప్రభుత్వమే ఏకైక ఆశగా మిగిలింది. మండలంలోని నవాబ్ పేట, బడంపేట్, కొన్యాల, పన్యాల, కాసాల,రెడ్డి ఖానాపూర్ గ్రామాల్లో మంజీరా నది తీరాన,కట్టు కాలువల తీరాన ఉన్న పత్తి పొలాల్లో నీరు నిలిచి వేర్లు కుళ్లిపోవడం ప్రారంభమైంది. రైతులు పెట్టిన పెట్టుబడులు వృథాగా మారిపోయే పరిస్థితి ఏర్పడింది. ఒక ఎకరాకు రూ.25 వేల వరకు పెట్టుబడులు పెట్టామని, కౌలు రైతులు 70 వేలు పెట్టుబడులు పెట్టామని, వర్షం కారణంగా ఆ డబ్బంతా మట్టిలో కలిసిపోయిందని రైతులు వేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు హరి బాబు నవపేట్





మాట్లాడుతూ - మేము కూలీలకు, ఎరువులకు అప్పులు చేసి పంట వేసుకున్నాం. ఇప్పుడు వానలతో మొత్తం పంట మునిగిపోయింది. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ప్రకటించకపోతే మేము రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు దుర్గా రెడ్డి రెడ్డిఖనపూర్ మాట్లాడుతూ- పంట బీమా సక్రమంగా అందించాలి. లేకపోతే మాకున్న అప్పులు తీర్చలేము. పత్తి ధరలు కూడా పడిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతుల జీవనోపాధి పెద్ద ప్రశ్నగా మారింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు తక్షణమే ప్రభావిత గ్రామాల్లో పర్యటించి నష్టాలను అంచనా వేసి, సకాలంలో సహాయం అందించాలన్న డిమాండ్ రైతుల నుంచి వెల్లువెత్తుతోంది.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో పరామర్శ

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ






**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 28 (సిరి న్యూస్)** :రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ మెదక్ జిల్లాలోని రామాయంపేటలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన. వరద బాధితులతో మాట్లాడారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు. గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల రామాయంపేట జలదిగ్బంధంలో చిక్కుకుందన్నారు. గత రెండు రోజుల నుండి భారీ వర్షాలలో చిక్కుకున్న 60 మందిని జిల్లా డిజాస్టర్ యంత్రాంగం, రెవిన్యూ, పోలీసులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కాపాడారన్నారు. ఇద్దరూ వ్యక్తులు గల్లంతయ్యారన్నారు. వరదల్లో కొట్టుకుపోయిన ఒకరి మృతదేహం లభించిందని మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు. జిల్లా కు చెందిన ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను కాపాడే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. వరద ప్రాంతాల్లో, లోతట్టు ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో మంత్రి టెలిఫోన్లో సమీక్షించారు. గత 50 ఏళ్ల లో ఇంతటి భారీ వర్షాలను చూడలేదని స్థానిక ప్రజలు మంత్రికి తెలిపారు. మెదక్ జిల్లాలోని రామాయంపేట లోని కామారెడ్డి రోడ్ లో ఉన్న బీసీ కాలనీ నీటి మునిగిన ఇండ్లను వరదని ఉద్రిత్తిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు. రామాయంపేటలోని వరద ప్రభావిత ప్రాంతాలను లోతట్టు ప్రాంతాలను మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు గారితో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి నిత్యవసర వస్తువులను భోజనాలను బట్టలను బెడ్ షీట్లను అందజేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నిజాం పేట మల్కా చెరువు , కోనాపుర్ , నందిగామ రోడ్డు లో దెబ్బ తిన్న బ్రిడ్జి , సాయి చెరువు అలుగు లను క్షేత్ర స్థాయిలో మంత్రి దామోదర్ రాజనర్సింహా పరిశీలించారు. వచ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలు రెవిన్యూ ,పోలీస్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందికి సహకరించాలని మంత్రి ప్రజలకు సూచించారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలని సూచించారు. దెబ్బ తిన్న ఇండ్లు , పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు పరిశీలించారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉంద న్నారు జననష్టం జరగకుండా నష్ట నివారణ చర్యలను చేపడుతున్నామన్నారు .దెబ్బతిన్న రోడ్లను త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. పంట నష్టం .ఆస్తి నష్టం అంశాలను రెవిన్యూ యత్రాం గం అంచనా లు రూపొందిస్తున్నారన్నారు . గత 50 ఏళ్ల చరిత్రలో ఇంతటి వర్షం కురవలేదన్నారు . రామాయంపేట , కామారెడ్డి, మెదక్ లలోని కొన్ని మండలాలలో, ప్రాంతాలలో సుమారు 200 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదయింద అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని మంత్రి వెల్లడించారు. ప్రజలకు పూర్తి అండగా ప్రభుత్వ యంత్రాంగం ఉందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు నిరంతరం సహాయక చర్యలను మంత్రి దామోదర్ రాజనర్సింహా పర్యవేక్షిస్తున్నామన్నారు.



# జిల్లాకు రెడ్ అలర్ట్





- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు
- పొంగిపోర్లే, వాగులు, వంకలను చూడటానికి వెళ్లకూడదు
- దాటడానికి ప్రయత్నించకూడదు
- సాగర్ చెరువు, సదాశివపేట ఊబ చెరువుల వద్ద నీటి మట్టాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ
- భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి
- అధికారులకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 28 (సిరి న్యూస్) :** కుండపోతాల కురుస్తున్న వర్షాల దృష్ట్యా వాగువలు వంకలు పొంగి పొర్లుతున్నాయని, ఎగువప్రాంతాల నుండి వచ్చే వరద ప్రవాహం వలన ఆనకట్టల వద్ద ప్రమాద స్థాయిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పర్యవేక్షించడానికి సంగారెడ్డి -మహబూబ్ సాగర్ చెర్వు, సదాశివపేట ఊబ - చెరువులను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా . చెరువుల వద్ద నీటి మట్టాన్ని పరిశీలించి, వరద ప్రవాహం వలన అత్యవసర పరిస్థితులు ఏర్పడితే.. ఏవైన గ్రామాలకు ప్రమాదం ఉండాని, ఇరిగేషన్ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. పొంగిపోర్లే వాగులను చూడటానికి, దాటడానికి ఎవ్వరూ రాకుండా ప్రమాద సూచిక బోర్డు లను ఏర్పాటు చేయించాలని, ప్రమాద అంచున బ్రిడ్జ్ ల వద్ద బందోబస్తు ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించడం జరిగింది.. శిథిలావస్తాలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండరాదని, నీళ్ళలో ఉన్న కరెంట్ పోల్స్ దగ్గర నుండి వెళ్లారాదని అన్నారు. రైతులు తడి చేతులతో బోర్ మోటార్, స్టార్టర్ లను ముట్టుకోవద్దని అన్నారు. పొంగిపోర్లే వాగులు, వంకలను చూడటానికి, దాటడానికి ప్రయత్నించకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగటానికి అవకాశం ఉంటుందని అన్నారు. వినాయక మండపాల వద్ద షాక్ సర్క్యూట్ కాకుండా నాణ్యమైన ఎలెక్ట్రిక్ వైర్ కనెక్షన్ ఉండేలా చూడాలని, అత్యవసర సమయాలలో డైల్ 100 లేదా సమీప పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఈ విజిటింగ్ లో ఎస్పీ గారి వెంబడి సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఆర్.డి.ఓ రవీందర్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, సదాశివపేట మున్సిపల్ కమిషనర్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.